


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 15-08-2019 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 42 సంచిక : 292 పేజీలు : 8 వెల : 1 రూపాయి




### ఉగాది నాటికి

# ఇళ్లపట్టాలివ్వాలి

- ఎలాంటి పొరపాట్లు జరగకూడదు
- భూముల సమగ్ర సర్వేకి సన్నద్ధం
- భూ వివాదాలు తగ్గించేందుకే రీసర్వే
- ఇది విప్లవాత్మక మార్పునకు నాంది
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్

అమరావతి : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం రెవెన్యూ శాఖపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష

తరువాయి 2లో..

**పాఠకులకు, ప్రకటనకర్తలకు,**
**73వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**
-- ఎడిటర్









# పౌర్ణమికి ఘనంగా ఏర్పాట్లు

నాతవరం: నాతవరం: శ్రీ కోటమ్మ తల్లి వన సమీపంలో ఉన్న పాకలపాటి గురుదేవుల ఆశ్రమం వద్ద పౌర్ణమికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని పాకలపాటి గురుదేవుల సేవకులు పున్నమి స్వామి తెలిపారు. నాతవరం గ్రామం నందు ఉన్న పాకలపాటి గురుదేవుల ఆశ్రమం నందు ప్రతీ పౌర్ణమి రోజున అన్న సమారాధన నిర్వహిస్తున్నామని, ఈ నెల 15వ తేదీ గురువారం పౌర్ణమి సందర్భంగా అన్నసమారాధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం నుండి పూజలు, హరి భజన కీర్తనలు నిర్వహిస్తున్నమని తెలిపారు. చతురమాస దీక్షలో ఉన్న పున్నమి స్వామి, హిమాలయ పర్వతాల నుండి వచ్చి ఉంటుంన్న నాగబాబా స్వామి వారి నిర్వాహణలో ఈ పౌర్ణమి భోజనాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# పారిశుధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి




తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

రోలుగుంట : రోలుగుంట మండలంలో పని చేస్తున్న పంచాయతీ పారిశుధ్య కార్మి కుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ 13.2.2019న జిఒ నెంబర్ 57 ప్రకారం రూ.10వేల వేతనం అమలు చేయా లన్నారు. కార్మికులకు సబ్బులు, ఆయిల్ ఇవ్వా లని డిమాండ్ చేశారు. అలాగే కార్మికులకు పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు.

అనం తరం కార్యాలయ సూపరిండెంటెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏబివిపికి సంఘానికి వ్యతిరేకంగా నిరసన




నర్సీపట్నం : ఏబివిపి సంఘానికి వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎస్.రమణ మాట్లాడుతూ రామ మంద్రిలో రత్నాకర్ అనే విద్యార్థిపై ఏబివిపి నాయకులు గుండాగిరి చేస్తూ బీరు బాటిళ్లతో గాయ పరచారన్నారు. ఆసుపత్రికి వెళ్లి కోలు కుంటున్న రత్నాకర్‌ను మళ్లీ అదే నాయకులు దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డా రన్నారు. కావున చట్టవ్యతిరేక చర్యలకు నిరశిస్తూ రత్నాకర్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలని కోరారు. ఇటువంటి చర్యలకు ఏబివిపి మానుకోవాలని చెప్పారు పార్థు, నానిబాబు, రామరాజు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్లు వెంటనే తెరిపించాలి

## కార్మికుల ధర్నా




నర్సీపట్నం: అన్న క్యాంటీన్లు తెరిపించాలని నర్సీపట్నంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో నర్సీపట్నం అన్న క్యాంటీన్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌లను ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నిలిపివేయడం దారుణమన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు విద్యా సంస్థలు, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లకు విశేష ప్రజాధారణ పొందుతున్నాయన్నారు. వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజానీకానికి అతి తక్కువగా 5 రూపాయలకు మూడు పూటల భోజనం అందించేటువంటి అన్న క్యాంటీన్‌లను నిలిపివేయడం సరైంది కాదని అన్నారు. విశాఖ జిల్లాలో అన్న క్యాంటీన్‌లో పని చేసే కార్మికులు సుమారు 400 మంది ఉంటారని అన్నారు. అంతేకాకుండా మహిళా కార్మికులు ఉపాధి లేక నష్టపోయారన్నారు. కావున వెంటనే అన్న క్యాంటీన్లు తెరవాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిఐటియు డివిజన్ అధ్యక్షుడు డి.సత్తిబాబు, కార్మికులు ఎ.సరస్వతి, వి.వెంకట, లక్ష్మి, ఆర్.రావయమ్మ, రమణమ్మ, లక్ష్మి, నాగేశ్వరరావు, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈకేవైసి నమోదుకు కష్టాలు

మాకవరపాలెం: మండలంలోని మీ సేవ కేంద్రాలు గత మూడు రోజులుగా జనంతో కిటకిటలాడుతున్నాయి. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మీ సేవ కేంద్రం వద్ద ఉదయం ఏడు గంటల నుంచే జనం క్యూకడుతున్నారు. రేషన్ కార్డుదారులకు ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్(ఈకేవైసి)ను ప్రభుత్వం తప్పని సరి చేయడంతో నమోదుకు పిల్లాపాపలతో అంతా ఆయా కేంద్రాలకు చేరుతున్నారు.

# శాకంబరీదేవిగా కన్యకాపరమేశ్వరి

ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం పట్టణంలోని స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయవీధిలో ప్రతిష్టించిన కన్యకాపరమేశ్వరిదేవిని శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకొని శాకంబరీదేవిగా అలంకరించారు. ఉదయం పరమేశ్వరిదేవితో పాటు గురవాయిరప్ప, వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామికి నిత్యారాధనల అనంతరం పలు రకాల కూరగాయలతో అమ్మవారిని అలంకరించారు. శాకంబరీదేవిగా పరమేశ్వరిదేవి నిలువెత్తు రూపాన్ని దర్శించేందుకు ఆర్యవైశ్యులతో పాటు ఇతర భక్తులు తరలివచ్చారు. సాయంత్రం లలితా సహస్ర నామపారాయణ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# ఉగాది నాటికి ఇళ్ల పట్టాలివ్వాలి



నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఉగాది నాటికి ఇళ్లపట్టాలు సంతృప్తికర స్థాయిలో ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆదేశాలిచ్చారు. అత్యాధునిక పరికరాలు ఉపయోగించి భూముల సమగ్ర రీసర్వేను త్వరగా పూర్తి చేయాలని, ఈ సందర్భంగా ఎక్కడా, ఎలాంటి పొరపాట్లు జరగకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గ్రామ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైనవారిని గుర్తిస్తారని అన్నారు.

ఈ సందర్భంగా ఉగాది నాటికి ఇళ్ల స్థలాల పంపిణీ ఏర్పాట్లను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉగాదికి నెల రోజులకు ముందే భూమిని అందుబాటులో ఉంచే ప్రయత్నాలు చేశామని, ఇళ్ల స్థలాల కోసం 23,448 ఎకరాలు గుర్తించామని, ఈ భూములపై పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో 20,800 ఎకరాలు, అర్బన్ ప్రాంతాల్లో 2,580 ఎకరాలు అందుబాటులో ఉందని, ఈ భూమి ఏ స్థితిలో ఉందన్న దానిపై పరిశీలన చేస్తున్నామన్నారు. ఇంటి నిర్మాణానికి అనుకూలంగా ఉందా? లేదా? అన్న పరిశీలన వేగంగా జరుగుతోందని తెలిపారు. గ్రామాల్లో దాదాపు 14.06 లక్షల మంది, పట్టణాల్లో 12.69 లక్షలమంది ఇళ్లస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని అంచనా ఉందని, ప్రస్తుతం గుర్తించిన భూమి ద్వారా దాదాపు 9 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వగలుగుతామని అధికారులు వివరించారు. పట్టణాల్లో మరో 2 లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇవ్వడానికి భూమి అందుబాటులో ఉందని, దాదాపు 15.75 లక్షలమందికి ఇంకా భూమిని సమకూర్చాల్సి ఉందంటూ ముఖ్యమంత్రికి అధికారులు నివేదిక అందించారు.

భూముల సమగ్ర సర్వేకి సన్నద్ధం

రాష్ట్రంలో భూముల సమగ్ర సర్వేకు సన్నద్ధంగా ఉన్నట్లు రెవెన్యూ శాఖ తెలిపింది. రీసర్వే ప్రణాళికను అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. సమగ్ర సర్వే కోసం రూ. 1688 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం. మొత్తం రాష్ట్ర విస్తీర్ణం 1.63 లక్షల చ.కి.మీలు కాగా, అందులో 1.22 లక్షల చ.కి.మీ మేర సర్వే చేయనున్నాం. మిగతా 38,8000 చ.కి.మీ అటవీ భూమి కాగా, మరో 2,200 కి.మీ మేర జనావాసాలు ఉన్నాయి. మొత్తం 679 మండలాలు, 17,460 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మొత్తం ఎఫ్ఎంబీలు 49 లక్షలు కాగా, సబ్ డివిజనల్ రికార్డెడ్ ఎఫ్ఎంబీలు 159 లక్షలు ఉన్నాయి. అలాగే భూ యజమానులు 2.36 కోట్ల మంది ఉన్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు

రీ సర్వే ఎందుకంటే?..

తొలిసారిగా 1880-1930ల మధ్య రైత్వారీ గ్రామాలపై రికార్డు జరిగింది. ఆ తర్వాత 1960-80 మధ్య మరోసారి సెటిల్‌మెంట్ గ్రామాలపై రికార్డు నిర్వహించారు. అయితే చాలా వరకు రికార్డులు పోవడం, ఉన్నదాంట్లో కూడా సమాచారం సరిగా అప్‌డేట్ కాకపోవడం. అలాగే క్షేత్ర స్థాయిలో ఉన్న భూములకీ, రికార్డులకూ పొంతన లేకుండా పోయింది. సర్వే చేయమంటూ వస్తున్న దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నందునా.. భూ వివాదాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రెవెన్యూ వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం కుదరడం కోసం.

విప్లవాత్మక మార్పునకు నాంది..

భూముల సమగ్ర సర్వే ఒక విప్లవాత్మక మార్పునకు నాంది పలుకబోతోందని అధికారులు వివరించారు. మొత్తంగా 3,17,44,060 ఎకరాల సర్వే చేపడతామని.. సర్వే మౌలిక సదుపాయాల కోసం రూ. 346 కోట్లు, ఫీల్డ్ సర్వే, టైటిల్ ఎంక్వైరీ కోసం రూ. 1342 కోట్లు ఖర్చు కానుందని చెప్పారు. ఇందుకోసం సీఓఆర్ఎస్ (కంటిన్యూస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్, కార్స్) నెట్‌వర్క్ వినియోగిస్తామని తెలిపారు. ప్రతి చదరపు కిలోమీటర్ సర్వేకు ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్, జీపీఎస్ పరికరాల వినియోగం. రోవర్స్ ద్వారా సమాచారణ సేకరణ చేయడంతోపాటు ఉపగ్రహాల సేవల పొందడం. అర నిమిషంలో రీడింగ్ వచ్చేలా ఏర్పాట్లు. రెండు సెంటీమీటర్లు అటు ఇటుగా ఉన్న పరిమాణంలో స్థలాన్ని కూడా కచ్చితత్వంతో సర్వే చేయడం. ఎక్కువ పరికరాలు కొంటున్నందున సర్వే ఖర్చు తగ్గించడం. ఒకేసారి మూడు వేల గ్రామాల్లో సర్వే. 75 బేస్ స్టేషన్లు, 3440 రోవర్స్ ఫీల్డ్‌సర్వే, ఒక కంట్రోల్ సెంటర్. సర్వే కోసం 1850 లాప్‌టాప్స్ వినియోగం, 700 డెస్క్ టాప్స్ వినియోగం. జీఐఎస్ సాఫ్ట్‌వేర్ వినియోగం.

మొత్తం పరికరాల కోసం దాదాపు రూ.300 కోట్లు. సర్వే సిబ్బందికి శిక్షణ, ప్రతి మూడు గ్రామాలకూ ఒక టీం. ప్రతి టీంలో ముగ్గురు సర్వేయర్లు.. వీరిని పర్యవేక్షించేందుకు మండలస్థాయి సర్వేయర్. మండల స్థాయిలో మానిటరింగ్ అధికారిగా తహశీల్దార్. ప్రతి గ్రామానికి ముగ్గురు చొప్పున సర్వేకోసం కేటాయింపు. మూడు విడతల్లో సర్వే.. రెండున్నర సంవత్సరాల్లో నాణ్యతతో సర్వే పూర్తిచేయాలని నిర్ణయం తీసుకోవాలన్నారు.

# లోకేష్ నోరు అదుపులో పెట్టుకో

- విజయ్ సాయి రెడ్డిపై దుష్ప్రచారం మానుకో
- వైసీపీ విశాఖ నగర యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ



విశాఖసిటీ : నారా లోకేష్ ట్విట్టర్ ద్వారా విజయ్ సాయి రెడ్డి పై కారుకూతలు మాని, నోరు అదుపులో పెట్టుకోవాలని వైసిపి విశాఖ నగర యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ హెచ్చరించారు. బుధవారం నగర పార్టీ కార్యాలయంలో వైసిపి అనుబంధ విభాగాల తో కలసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి పరిపాలనలో అమరావతి అంతా గ్రాఫిక్స్లో చూపిస్తూ, లేనిది ఉన్నట్లుగా చేస్తూ ప్రజలను మోసం చేశారన్నారు ఇప్పుడు కూడా అలానే విజయ్ సాయి రెడ్డి అనలేని మాటలను అన్నటుగా వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గ్రామా వాలంటీర్లో పన్నెండు వేళా కోట్లు స్కాం జరిగింది అని పచ్చి అబద్దాలు ఆడే నారా లోకేష్ కి కనీసం అందులో ఎన్ని సున్నాలు ఉంటాయో కూడా తెలియదని ఎద్దేవా చేసారు.. జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. భూ బకాసురుల రాష్ట్రాన్ని దోచుకు తిన్నారు. జగన్మోహన్ రెడ్డి పారదర్శకంగా సుమారు 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఉంటే నారా లోకేష్ ఓర్వలేక అవాకులు చవాకులు ట్విట్టర్ ద్వారా వాగుతున్నారన్నారు. టీడీపీ హయాంలో రాష్ట్రాన్ని అనారోగ్యం గా తయారు చేస్తే జగన్మోహనరెడ్డి వైద్యుడిలా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ వాలంటీర్లుగా ఎంపికైన వారిలో టీడీపీ కార్యకర్తలు కూడా ఉన్నారని నిరూపిస్తే లోకేష్ చంద్రబాబు తమ పదవులకి రాజీనామా చేస్తారని ప్రశ్నించారు. భారతదేశ రాజకీయ చరిత్రలో కేవలం నలభై రోజులలో రెండున్నర లక్షల ఉద్యోగాలకి నోటిఫికెషన్స్ ఇచ్చి నియామకపత్రాలు అందజేసిన ఏకైక ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి పభుత్వం అని యువతకి ఇంత పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తుండడంతో లోకేష్ ఈర్ష్య కడుపుమంటతో ఈ రకమైన తప్పుడు కధనాలు అల్లుతున్నారని ఇకనైనా తీరు మార్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, మహిళా అధ్యక్షురాలు పీలా వెంకటలక్ష్మి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షురాలు యువ మాజీ కార్పొరేటర్ ఆలేటి హేమలత విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర, విల్లూరి భాస్కరరావు కొణతాల శ్రీనివాస్ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదేవి వర్మ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పల చందు జార్జ్ నాని ఉత్తర నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షుడు సూరిబాబు కల్చర్ విభాగం అధ్యక్షుడు మారుతి ప్రసాద్ శరత్ చంద్ర శైలేష్ పాల్గొన్నారు.

# ఏపీకి స్వదేశీ దర్శన్ నిధులు మంజూరు చేయండి



న్యూఢిల్లీ : కేంద్ర పర్యాటక శాఖ మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్‌ను బుధవారం ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్, వైఎస్సార్‌సీసీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చించారు. రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. విజయవాడలో చంద్రబాబు ప్రభుత్వం దేవాలయాలను కూల్చి ఘోర తప్పిదం చేసిందని, ఆ 24 దేవాలయాలను తిరిగి పున ప్రతిష్ట చేస్తామని హామీ ఇచ్చారు. దేవాలయాల కోసం ప్రత్యేకంగా ఆర్థిక సాయం చేయాలని కోరినట్లు, దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన తప్పును తమ ప్రభుత్వం సరిచేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రం స్వదేశీ దర్శన్ పథకం కింద రాష్ట్రానికి నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. గత ప్రభుత్వం పట్టించుకోని కారణంగా రాష్ట్రానికి ఈ పథకం ద్వారా నిధులు రాలేదని, కేంద్రానికి స్వదేశి దర్శన్ కింద 900 కోట్లకు ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, త్వరలో అమరావతి లేదా విశాఖపట్నంలో పర్యాటక రంగంలో పెట్టుబడులపై సదస్సు నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

కేంద్రం పర్యాటక మంత్రి సమయాన్ని బట్టి తేదీలను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఆ తేదీలకు అనుగుణంగానే పర్యాటక సదస్సును నిర్వహిస్తామన్నారు. ఈ నెల 25న జరిగే పర్యాటక శాఖ మంత్రుల సమావేశంలో తేదీలు ఖరారు చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

# అలరించిన రావలపూడి శ్రీనివాస్ మాండలిన్ కచేరి

## వాయిద్య కళాకారులకు ఘన సత్కారం



మేండలిన్ కచేరితో అలరిస్తున్న రావలపూడి శ్రీనివాస్

చోడవరం : చోడవరం పట్టణంలోని కోపరేటివ్ కోలనీలెఎఓ గల ఆపదహర శ్రీనివాస క్షేత్రం ఆవరణలో కీ.శే.పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ మేండలిన్ విద్వాన్ యు. శ్రీనివాస్ శిష్యుడు రావలపూడి శ్రీనివాస్ చే నిర్వహించిన మేండలిన్ కచేరి ఆధ్యంతం సంగీత ప్రియులను అలరించింది. వాయిద్య కళాకారుల సేవా సంఘం విశాఖజిల్లా నక్కపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రావలపూడి శ్రీనివాస్ తన మేండలిన్ వాయిద్యంతో మంత్ర ముగ్దులను చేశాడు. నవరాగమాళిక వర్ణాలతో ప్రారంభమైన కచేరీ వాతాపిగణం, సామజమదగమణ, ఎందరో మహానుభావులు, రఘువంశ తిలక తదితర కీర్తనలను మేండలిన్‌పై అలవోకగా పలికిస్తూ పలువురు మన్ననలు అందుకున్నాడు. అనంతరం శ్రీనివాస్‌తో పాటు ఇటీవల వాయిద్యకళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా నియామకమైన ముచ్చుపల్లి వెంకటరమణ, రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన రాయవరపు నానాజీని కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే సోదరుడు జయదేవ్ తదితరులచే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పప్పల రమణమూర్తి, ఏ.ఆర్.జె.శర్మ,సూరిశెట్టి నాగదుర్గ గోవింద, ఓరుగంటి నెహ్రూ, బొడ్డు శ్రీరామమూర్తి, రిటైర్డు సి.ఐ, యూ.వి.సూర్యనారాయణ, వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గొనుగుంట్ల యలమందరావు, ఇంటూరి మురళీకృష్ణ, వర్కింగ్ అధ్యక్షులు ఆకులూరి సుబ్బారావు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సి.హెచ్.రాజేశ్వరి,ప్రచార కార్యదర్శి గొలుగుంట్ల శ్రీను, స్థానిక వాయిద్య కళాకారులు ముచ్చుపల్లి గంగరాజు, ముచ్చుపల్లి లోవశ్రీ, అన్నమాఛార్య సంగీత పీఠం కార్యదర్శి రామయ్యరెడ్డి,ప్రముఖ గాయకుడు కొత్తకోట నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# సర్క్యులర్ ఎకానమిపై గీతం సదస్సు

సాగర్‌నగర్: ఆర్థిక రంగంలో "సర్క్యులర్ ఎకానిమి" ప్రాధాన్యతపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సదస్సును నిర్వహించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడూతూ యు.కె.కు చెందిన రాయిల్ అకాడమి ఆఫ్ ఇంజనీరింగ్‌తో కలసి గీతం పరిశోధకులు సర్క్యులర్ ఎకానమిపై అద్యయనం చేస్తున్నారని తెలిపారు. జాదవ్ పూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సాధన్ కె. ఘోష్ మాట్లాడూతూ వ్యర్థాల నుంచి సహితం ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చునని, పట్టణాలలో వెలువడే వ్యర్థాలను సమర్థంగా శక్తి ఉత్పాదన ఇతర అవసరాలకు ఉపయోగించుకోవాలన్నారు. దివిస్ లేబోరేటరీస్ డైరక్టర్ (ప్రాజెక్టులు) మధుసూధనరావు మాట్లాడుతూ తమ సంస్థలో సర్క్యులర్ ఎకానమి ఏ విధంగా అమల జరుగుతోంది వివరించారు.

ప్రొఫెసర్ రాజా పి.పప్పు మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యవంతంగా ఉంటే సంస్థ ప్రగతి పథంలో నడుస్తుందని, పని స్థలాలలో ఆరోగ్య భద్రత పై పరిశ్రమలు, సంస్థలు దృష్టి పెట్టాలని సూచించారు.ప్రథమ ఆస్పత్రి వైద్యనిపుణురాలు డాక్టర్ పి.జ్యోత్స్న మాట్లాడుతూ ఉద్యోగస్తులు శారీరకంగా, మానసికంగా లేకపోతే పరిశ్రమల ఉత్పాదన, ప్రగతి కుంటుపడుతోందని తెలిపారు. గ్లోబల్ ఛాలెంజ్ రీసెర్చి ఫండ్ ప్రధాన పరిశోధకుడు ప్రొఫెసర్ ఎన్.సాయి సుధాకర్ అద్యక్షతన జరిగిన ఈ సదస్సులో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కన్సెల్టెన్సీ సేవల డైరక్టర్ ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్. సత్యనారాయణ, ఆటోనగర్ చిన్నతరహ పరిశ్రమల సంఘం ప్రతినిధి ఎ.కృష్ణబాలాజీ తదితరులు పాల్గోన్నారు.

# మండల కేంద్రాల్లో స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయాలి

**తహసిల్దార్లు భూ సమస్యలు, పౌర సరఫరాల అర్జీలు చూసుకోవాలి**

**ఎంపిడిఓలు అభివృద్ధి కార్యక్రమాల అర్జీలు చూసుకోవాలి**

**ముఖ్యమంత్రి సెప్టెంబరు నెల నుండి జిల్లాల పర్యటన**

**సెప్టెంబరు 1నుండి గ్రామ, వార్డు కార్యదర్శులకు పరీక్షలు**

**జిల్లాలో 536 పరీక్షా కేంద్రాలు**



తహసిల్ధార్లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన కలెక్టర్ వినయ్ చంద్

విశాఖపట్నం: గ్రామ సచివాలయ ఉద్యోగాల అభ్యర్థులకు సెప్టెబరు 1వ తేది నుండి పరీక్ష ఉంటుంధని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం నుండి తహసిల్ధార్లు, ఎంపిడిఓలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పరీక్షలు సెప్టెంబరు 1, 3, 4 తేదీలలో మరియు 6, 7, 8 తేదీలలో ఉంటాయన్నారు. జిల్లాలో 1.31 లక్షల మంది వరకు అభ్యర్థులు పరీక్షకు హాజరు కావచ్చుని, ప్రతీ మండలానికి కెపాసిటి సరిపోతుందో లేదో చూసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు తహసిల్ధార్లు, ఎంపిడిఓలు వ్యక్తిగతంగా వెళ్లి అక్కడ అభ్యర్థులకు కావలసిన మౌళిక సదుపాయలు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు తక్షణమే దీనిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సెప్టెంబరు 1,3,4,6,7,8 తేదీలలో పరీక్షలు జరగబోయే సంబంధిత విద్యాసంస్థలకు సెలవు ఇవ్వాలని చెప్పాలన్నారు. అనకాపల్లి డివిజన్‌కు 103, నర్సీపట్నం డివిజన్ కు 59, పాడేరు డివిజన్ కు 46, విశాఖపట్నం డివిజన్‌కు 328 పరీక్షా కేంద్రాలు ఉన్నాయన్నారు.

ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా గ్రామ వాలంటీర్లకు గుర్తింపు కార్డులను అందజేయాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ ఎంపిడిఓలకు, తహసిల్ధార్లకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం టెంట్ వేసి గ్రామ వాలంటీర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేయాలని, ఈ సమావేశంనకు ప్రజా ప్రతినిధులు వచ్చే విధంగా సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ వాలంటీర్లు ఏమి చేయాలనే విషయాలను వారికి తెలపాలన్నారు. ఆ రోజున ముఖ్యమంత్రి గ్రామ వాలంటీర్లకు సంబంధించిన కార్యక్రమం విజయవాడ నుండి టి.వి.లో ప్రత్యక్ష ప్రచారం ఉంటుందని, ఎంపిడిఓ.లు టి.వి. సమావేశం దగ్గర ఒక టి.వి.లను ఏర్పాటు చేయాలన్నారు. వారి చేతుల మీదుగానే గ్రామ వాలంటీర్లకు గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. జిల్లా పరిషత్ సిఇఓ రమణమూర్తి మాట్లాడుతూ గ్రామ వాలంటీర్ల కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఎంపిడిఓలదేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్. శివశంకర్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీదేవి, జడ్పి సిఇఓ రమణమూర్తి, డిపిఓ కృష్ణకుమారి, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ. శ్రీనివాసరావు, డి. సెక్షన్ పర్యవేక్షకులు రత్నం, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్సో ఆయా మండలాల నుండి తహసిల్ధార్లు, ఎంపిడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ జె.నివాస్**



శ్రీకాకుళం: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రజలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. నివాస్ బుధవారం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని తెలిపారు. జెండా వందనం అనంతరం పోలీసు బృందం వారిచే మార్చ్ ఫాస్ట్, పేరేడ్ మరియు ఎస్.సి.సి, స్కౌట్స్, గ్రీన్ కాట్స్ , ఆం.ప్ర.సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బృందాల పేరేడ్, విన్యాసాలు, మాక్ డ్రిల్ తదితర ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. తదుపరి వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను వివరించే విధంగా వివిధ శాఖల శకటాల ప్రదర్శన ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.అలాగే స్వాతంత్ర్య సమరయోధులకు దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానాలు, ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల పంపిణీ ఉంటుందన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం రోజునే సిక్కోలు ఆవిర్భావ దినోత్సవం కావడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలక్టర్ ఎ.భార్గవ్ తేజ్, నగరపాలక సంస్థ కమీష నర్ డి.ఎస్.వి. దేవకుమార్, శ్రీకాకుళం రెవిన్యూ డివిజనల్ అధికారి యం.వి. రమణ, తహశీల్దా రులు ఐ.టి.కుమార్, యస్.సుధాసాగర్, యం. ప్రవల్లిక , రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధి పెంకి చైతన్య కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి ఎంపీని కలిసిన ఎస్డీఐ అధికారులు



ఆరిలోవ: ఆరిలోవలో హిందుస్థాన్ పెట్రోలియం వారిచే నడపబడుతున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ అధికారులు బుధవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు సత్యవతితో భేటీ అయ్యారు. ఆమె సూచన మేరకు అనకాపల్లి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపయోగ పడేలా తమ ఇన్స్టిట్యూట్ కు అనుబంధ కేంద్రాన్ని అనకాపల్లిలో నెలకొల్పేందుకు తగు ప్రయత్నాలు చేస్తున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు. దీనిని కొనియాడుతూ, ప్రస్తుతం విరివిగా అవసరమున్న కోర్సులను గుర్తించి, వాటిలో శిక్షణ, ఉద్యోగకల్పనకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ నెల 16 నుండి 31 వరకు జరిగే స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా అనకాపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి, ఆర్టీసీ కాంప్లెక్సులలో హెచ్పీసీఎల్ ద్వారా కొన్ని ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు అధికారులు డాక్టర్ నరసింహ దాసు, మహేష్, కిరణ్ కుమార్ లు ఆమెకు తెలియజేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో ఎస్డీఐ చేస్తున్న క ృషికి తన ప్రోత్సాహం, సహకారం తప్పక అందించగలనని సత్యవతి హామీ ఇచ్చారు.

# లీప్ పోస్టర్ ఆవిష్కరణ

■ యువత నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలి

■ వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: యువత నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో ఏయూ విద్యార్థులు నిర్వహిస్తున్న లీప్ క్లబ్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ యువతను మార్గనిర్దేశం చేస్తూ ముందుకు తీసుకువెళ్లా లన్నారు. విధానాల రూపకల్పనలో యువత భాగస్వామం ఎంతో అవసరి సూచించారు.

లీప్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ లగుడు మాట్లాడుతూ యువత భాగస్వామ్యంతో ఈ నెల 17వ తేదీన వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. యువతలో నాయకత్వం, సాధికారత, విధాన రూపకల్పన అనే మూడు అంశాలు ప్రధానంగా ఈ కార్యక్రం చేపడుతున్నామన్నారు.

జాతీ నిర్మాణంలో యువతను భాగస్వామ్యం చేయడం ప్రధాన ఉద్దేశమన్నారు.

కార్యక్రమంలో డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, షేక్ ఫరీన్, కె.రామి రెడ్డి, నిశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై 24 గంటలలోగా స్పందించాలి

**విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు**

విఎంఆర్డిఏ: విఎంఆర్డిఏ కార్యాలయానికి అందిన ఫిర్యాదులకు 24 గంటల్లో సమాధానమివ్వాలని విఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు అధికారులకు ఆదేశించారు. బుధవారం ప్లానింగ్ విభాగపు అధికారులతో సమీక్షించారు. ఇక పై వారనికో విభాగాన్ని సమీక్షిస్తానని, ప్రతి వారం లో అభివృద్ధి కనపడాలని ఆదేశించారు. రికార్డులన్నీ డిజిటైజషన్ జరగాలని సూచించారు. ప్రస్తుత మాస్టర్ ప్లాన్ 2021 తో ముగుస్తున్నందున, ఈ లోగా కొత్త మాస్టర్ ప్లాన్ తయారీ పూర్తి కావాలని అన్నారు. టైమ్ లైన్ పెట్టుకొని, గూగుల్ మాప్స్ సహకారంతో పెరెస్పెక్టివ్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. వుడా , విఎంఆర్డిఏ లలో జరిగిన కార్యక్రమాలన్నీ డాక్యుమెంటరీ, సాఫ్ట్ కాపీ ల రూపం లో సమాచారమంతా లైబ్రరి రూపం లో భద్రపరచాలని అన్నారు. విఎంఆర్డిఏ నుండి విడిపోయిన బుడ, సుడా లతో మాస్టర్ ప్లాన్ లింక్ అయి ఉందని, భౌగోళిక, ఆర్థిక పరమైన అంశాలు ఉన్నాయని, వీటికి క్లారిఫికేషన్ కోసం ప్రభుత్వానికి రాయడం జరిగిందని చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ కమిషనర్ కు వివరించారు. సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ప్రతి ఉద్యోగి తను చేస్తున్న సీట్ కు సంబంధించి పూర్తి బాధ్యత తానే తీసుకోవాలని , గత అధికారులదని తప్పించుకోవడం జరగదని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో ప్లానింగ్ ,పి.ఓ, ఏ.పి.ఓ ఏ .ఓ లు, ఇతర సిబ్బంది హాజరైనారు.

# ఇన్‌వెస్టర్ల భద్రతకు అధిక ప్రాధాన్యత



సాగర్‌నగర్: దేశంలోని స్టాక్ ఎక్ఛ్సెంజ్‌ల ద్వారా వివిధ కంపెనీలలో మదుపు చేసే ఇన్‌వెస్టర్ల భద్రతకు సెక్యూరిటీస్ ఎక్ఛ్సెంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) అధిక ప్రాధాన్యతను ఇస్తుందని సెబీ జనరల్ మేనేజర్ కృష్ణానంద్ రాఘవన్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "ఇండియన్ సెక్యూరిటీస్ మార్కెట్స్" అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. 1992లో సెబీ ఏర్పాటయిన నాటి నుంచి ఇప్పటి వరకు కాలాను గుణంగా కొత్త చట్టాలతో పాటు సాంకేతికంగా మార్పులు చేస్తూ వస్తున్నామన్నారు. మార్కెట్‌లో కొందరు బ్రోకర్లు చేసే నేరాలపై సహితం ప్రత్యేక విభాగం ద్వారా నిఘా ఉంచుతున్నామన్నారు. విద్యార్థులకు ఆర్థిక అంశాలపై అవగాహనకు ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణతో పాటు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ పేరిట విద్యాలయాన్ని నిర్వహిస్తున్నామాన్నారు. ఈ నిర్ణయాల ద్వారా విదేశీ పెట్టుబడుల శాతం పెరిగిందన్నారు.

నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డిఎల్) నిపుణుడు వై. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో డిమాట్ అకౌంట్‌ల సంఖ్య 188.18 లక్షలకు చేరుకుందని తద్వారా రూ.179.18 లక్షల కోట్లు డిపాజిట్‌ల రూపంలో సమకూరాయని తెలిపారు. ఇది ప్రజల ఆర్థిక అక్షరాస్యతకు నిదర్శనమన్నారు. ఎన్ఎస్‌డిఎల్ కార్యకలాపాలను వివరించారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఫైనాన్స్ విభాగం అధిపతి డాక్టర్ ఎమ్.ఎస్.వి.ప్రసాద్ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ డాక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు విశ్వవిద్యాలయం ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో భాగం విద్యార్థులకు షేర్ మార్కెట్‌పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

# పూడిక తొలగించి డ్రెయిన్లను మరమ్మతు చేయండి

**జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన**



విశాఖపట్నం/ మధురవాడ: పూడికను తొలగించి డ్రెయిన్లను మరమ్మతు చేయాలని జివియంసి కమిషనర్ డా.జి.సృజన ఆదేశించారు. పి.యం.పాలెం నాలుగవ వార్డు మెయిన్ రోడ్‌లో డ్రెయిన్‌ను బుధవారం పరిశీలించారు. అదేవిధంగా బెతానీ హౌస్ ఆఫ్ ప్రేయిర్ వద్ద పాడైన డ్రెయిన్‌ను పరిశిలించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు నిర్వహించడం ద్వారా మురుగు లేకుండా చూడాలని పేర్కోన్నారు. అనంతరం అపార్ట్‌మెంట్లను సందర్శించి సెట్‌బ్యాక్‌లు లేకుండా చూడాలని, ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలుండేటట్లు చూడాలని కోరారు. ప్రతి నిర్మాణానికి రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ తప్పక నిర్మించేలా చూడాలని ఆదేశించారు. దుర్గానగర్, చలమాజీ హెయిట్స్ అపార్ట్‌మెంట్స్‌ను పరిశీలించారు. స్థానికుల సమస్యలను విన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ పి.రాము, ఇఇ దిలీప్, ఏసిపి హరిదాసు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, జోనల్ సిబ్బంది పాల్గోన్నారు.

# జింక్ భూముల వ్యాపారానికి అనుమతులివ్వొద్దు

**పరిశ్రమ తెరవాలి.. లేదా భూములను తిరిగి రైతులకే ఇవ్వాలి**



విశాఖపట్నం: హిందుస్థాన్ జింక్ భూములను ల్యాండ్ కన్వర్షన్ చేసి ఆ భూములను వేదాంత యాజమాన్యం అమ్ముకోవడానికి, వ్యాపారం చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించడం విడనాడాలని సిఐటియు గ్రేటర్ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది. బుధవారం జగదాంబ వద్ద గల సిఐటియు ఆఫీస్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వమే పరిశ్రమను స్వాధీనం చేసుకుని నడపాలి. లేదా కాలుష్య రహిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. అంతేగాని భూములను ఇతర పరిశ్రమలకు గాని, నివేసన స్థలాలకు గాని అమ్మరాదని హెచ్చరించారు. లేని పక్షంలో కార్మికుల, ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వుంటుందని హెచ్చరిస్తున్నామని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, జింక్ భూముల పరిరక్షణకమిటీ కన్వీనర్ పి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖకు జ్వరం వచ్చింది

**పారాసిట్మల్ బిళ్లల వేట మొదలైంది**




నర్సీపట్నం : వైద్య ఆరోగ్యశాఖ, వైద్యవిధాన పరిషత్ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరం వచ్చిన వారికి ఇవ్వడానికి పారాసెట్మల్ మాత్రలు దొరకడం లేదు. జిల్లా కేంద్రం స్టోర్ లోని ఇవి లభ్యం కాలేదని వైద్యులు చెబుతున్నారు. ఆస్పత్రి అభివృద్ధి నిధులు గాని, ఇతర్రతా నిధులు గాని మొదట వడతకే దిక్కులేదని చెబుతున్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వైద్య ఆరోగ్య శాఖకు ప్రత్యేకంగా చూస్తానని చెప్పి నేటికి 60 రోజులు పూర్తయింది. విశాఖజిల్లాలోని ప్రత్యేకం గా పేరుగాంచిన నర్సీపట్నం ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి ఒకప్పుడు రాష్ట్రంలోనే ప్రసవాల సంఖ్య లో ప్రధానంగా నిలిచింది. ఇటువంటి ఆస్పత్రిలో కూడా కనీసం జ్వరం వచ్చిన వారికి ఇవ్వడానికి పారాసెట్మాల్ టాబ్లెట్ లేని పరిస్థితి నెలకొంది . కొన్ని అవసరమైన శిక్షణ కూడా అందుబాటులో లేవు. ఎవరికి చెప్పినా ఏమీ ప్రయోజనం లేదు ఇవన్నీ కార్యాలయ అంతర్గత సిబ్బందికి వైద్య సిబ్బంది కి తెలుసు . ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల కనీసం ఇటువంటి సీజన్లో జ్వరాలు వచ్చిన వారికి ఇచ్చేందుకు టాబ్లెట్ కూడా అందుబాటులో లేకపోవడం సామాన్య పేద ప్రజలపై ప్రభుత్వానికి ఎటువంటి ప్రమాదం ఉందో కనబడుతోంది.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**వాక్-ఇన్-ఇంటర్వ్యూ కొరకు ప్రకటన**

ఉద్యోగ ప్రకటన నెం: 2/2019/WAT/Med/Narg.Supt./Contract, Engagement, తేదీ: 31.07.2019

వాల్తేరు డివిజన్ యొక్క మెడికల్ డిపార్టుమెంట్‌లోని **లెవెల్-7 వందలి 07 నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టులు** భర్తీ చేయుటకు నిర్ణయించటమైనది. **ఈస్ట్ కోస్ట్ రైల్వే వెబ్‌సైట్: www.eastcoastrail.indianrailways.gov.in** నందు లభించు ఉద్యోగ ప్రకటనలో సూచించిన షరతులను పూరించగల పై పోస్టులు కొరకు ఆసక్తికల రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు మరియు ఫ్రెష్ అభ్యర్థులు **చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ వారి కార్యాలయం, డివిజనల్ రైల్వే హాస్పిటల్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, దొండపర్తి, విశాఖపట్నం-530004** వద్ద **09.09.2019**న **0900** గంటలు నుండి నిర్వహించు **"వాక్-ఇన్-ఇంటర్వ్యూ"** నకు హాజరుకావచ్చును.

PR-286/K/19-20 | డివిజనల్ రైల్వే మేనేజర్ (P), వాల్తేరు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆందోళనలు.. అరెస్టులు

హాంకాంగ్‌లో రెండు నెలలుగా కొనసాగుతున్న ప్రజాందోళనలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. తాజాగా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆందోళనకారులు ఆక్రమించటంతో జాతీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులన్నీ రద్దయ్యాయి. నల్లటి వస్త్రాలు ధరించి, కండ్లకు గంతలు కట్టుకొని వేలాదిమంది తిష్ట వేయటంతో విమానాశ్రయమంతా నల్లరంగు పులుమున్నట్లుగా మారిపోయింది. కొన్నిరోజుల కిందట పోలీసులు దాడిచేసి కొట్టడంతో ఓ మహిళ కన్ను కోల్పోయింది. ఈ దాడికి నిరసనగా ఆందోళనకారులంతా ఒక కన్నుకు నల్లటి రిబ్బన్‌తో చుట్టుకొని నిరసనలు తెలుపుతున్నారు. కొన్నిరోజులుగా ఆందోళనలు మరింత ఉధృతమై సాధారణ కార్మికులు, ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు లాయర్లు కూడా ఆందోళనకారులతో చేతులు కలుపుతున్నట్లు వార్తలొస్తున్నాయి. దీంతో హాంకాంగ్‌లో పాలనావ్యవస్థతో పాటు వర్తక వాణిజ్యాలు కూడా స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది. హాంకాంగ్‌లో నేరాలకు పాల్పడ్డ వారిని చైనాకు అప్పగించే బిల్లుపై హాంకాంగ్ పాలనాధికారాలు నిర్వహించే చీఫ్ సీఈవో కేరీ లామ్ సంతకం చేయటంతో ఆందోళనలు ఆరంభ మయ్యాయి. చైనా పాలకులు కక్షపూరితంగా వ్యవహరించటానికే ఈ బిల్లు అని హాంకాంగ్ వాసులు అనుమానిస్తున్నారు. ఒక దేశం రెండు వ్యవస్థలు అనే స్ఫూర్తికి భిన్నంగా చైనా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహిస్తున్నారు. చారిత్రకంగా చూస్తే హాంకాంగ్ ప్రజలది సుదీర్ఘకాలంగా పరాధీనతే. ఈ ఆధునిక శతాబ్దంలో కూడా హాంకాంగ్ సంపూర్ణ స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు నోచుకోలేదు. ఆసియా వాణిజ్య కూడలిగా, ఆర్థిక కేంద్రంగా భాసిల్లుతున్న హాంకాంగ్‌లో నానాటికీ ఆందోళనలు తీవ్రరూపం దాల్చుతుండటంతో పరిస్థితులు ఎటు దారితీస్తాయోననే ఆందోళన వ్యక్తమవుతున్నది. మొదట నేరస్తులను చైనాకు అప్పగించే బిల్లును వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేసిన ఆందోళనకారులు రోజులు గడుస్తున్నా కొద్దీ కొత్త డిమాండ్లను ముందుకు తెస్తుండటం గమనించదగింది. నేరస్తులను అప్పగించే బిల్లును వెనక్కితీసుకుంటున్నామని సీఈవో కేరీ లామ్ ప్రకటించినప్పటికీ ఆందోళనలు ఆగటం లేదు. తరతరాలు రాజవంశాల పాలనలో మగ్గిన హాంకాంగ్ పారిశ్రామిక విప్లవానంతరం బ్రిటిష్ వారి చేతుల్లోకి వెళ్లింది. క్వింగ్ రాజవంశీయుడైన రాజు, బ్రిటిష్ వారి మధ్య కుదిరిన నాన్‌కింగ్ ఒప్పందం ఫలితంగా హాంకాంగ్ 1842 నుంచి దశలవారీగా బ్రిటిష్ వారి చేతుల్లోకి చేరడం మొదలైంది. 1898లో చైనా హాం కాంగ్‌ను బ్రిటన్‌కు 99 ఏండ్లు లీజుకు ఇచ్చింది. ఈ గడువు ముగిసిన అనంతరం 1984లో బ్రిటన్ ప్రధాని మార్గరెట్ థాచర్ హయాంలో కుదిరిన ఒప్పందం మేరకు 1997 జూలై 1 తర్వాత హాంకాంగ్ చైనా చేతుల్లోకి వెళ్తుంది. పాలనాధికారం చైనా చేతుల్లోకి వెళ్లిన నాటి నుంచి హాంకాంగ్ ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. 1950 దశకంలో జరిగిన కొరియా యుద్ధం, చైనాలో జరిగిన గొప్ప ముందం జ, సాంస్కృతిక విప్లవకాలంలో ఆయా దేశాలనుంచి హాంకాంగ్‌లోకి పెద్దఎత్తున వలస కొనసాగింది. దీంతో పేదరికం, నిరుద్యోగం పెరిగిపోయింది. సాంఘిక అశాంతి నెలకొన్నది. హాం కాంగ్ కోర్టుల్లో కూడా చైనా ఆధిపత్యం కొనసాగుతుండటంతో దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఆం దోళనలు చెలరేగాయి. దేశ జనాభాలో సగానికి పైగా 60 లక్షల మంది రోడ్లపైకి వచ్చి చైనా ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా కదంతొక్కారు. సరిగ్గా ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజలు ఆందోళనబాట పట్టడం గమనార్హం. ఆసియా వాణిజ్య కూడలిగా, ఆర్థిక కేంద్రంగా భాసిల్లుతున్న హాంకాంగ్‌లో నానాటికీ ఆందోళనలు తీవ్రరూపం దాల్చుతుండటంతో పరిస్థితులు ఎటు దారితీస్తాయోననే ఆందోళన వ్యక్తమవుతున్నది. మొదట నేరస్తులను చైనాకు అప్పగించే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆందోళనకారులు రోజులు గడుస్తున్నా కొద్దీ కొత్త డిమాండ్లను ముందుకు తెస్తుండటం గమనించదగింది. నేరస్తులను అప్పగించే బిల్లును వెనక్కితీసు కుంటున్నామని సీఈవో కేరీ లామ్ ప్రకటించినప్పటికీ ఆందోళనలు ఆగటం లేదు. ప్రభుత్వ పాలనా కార్యాలయాలను, చట్టసభలను గతంలోనే ఆక్రమించి శాంతియుతంగా నిరసనలు తెలిపిన ప్రజలు ఇప్పుడు ఏకంగా విమానాశ్రయాలను చుట్టిముట్టి పోలీసులపై దాడులకు దిగుతున్నారు. తిరుగుబాటు- విముక్తి- స్వేచ్ఛ నినాదాలతో సంపూర్ణ స్వేచ్ఛా స్వాంతంత్ర్యాల కోసం పట్టు పడుతున్నారు. ఇదే అదనుగా చైనా పాలకులు కూడా కఠిన వైఖరి అవలంబించే తీరు కనిపిస్తున్నది. ఆందోళనకారుల్లో టెర్రరిస్టులున్నారని చైనా మీడియా ప్రచారానికి దిగుతున్నది. గతంలో స్వేచ్ఛ పేరిట చైనాలోని తీనాన్మెన్ స్క్వేర్ లో విద్యార్థులను ఊచకోత కోసిన చైనా పాలకుల దమననీతిని ప్రపంచం మరిచిపోలేదు. ఇప్పు డు కూడా హాంకాంగ్ ఉద్యమకారులను టెర్రరిస్టులుగా ముద్రవేసి ఎలాంటి అణిచివేత విధానాలకు తెగబడుతారోననే భయాలు సర్వత్రా ఉన్నాయి. ఇప్పటికే వందలాదిమంది ఆందోళనకారులను అరెస్టు చేసి నిర్బంధించింది.

# వర్సిటీ అభివృద్ధిలో భాగస్వాములుకండి

## పరిశ్రమల ప్రతినిధులతో ఏయూ వీసీ భేటీ .. సానుకూలంగా స్పందించిన ప్రతినిధులు

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధికి పరిశ్రమల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం తన కార్యాలయంలో కోరమండల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిర్ అల్వితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కోరమండల్ సంస్థ సిఎస్ఆర్‌లో భాగంగా ఐదువేల మెక్కలు నాటడానికి ముందకు వచ్చింది. వీటిని రెండేళ్ల నిర్వహణ బాధ్యతను సైతం కోరమండల్ సంస్థ నిర్వహిస్తుంది. దీనికి ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి సంసిద్ధత వ్యక్తం చేశారు. అదే విధంగా ఏయూలో సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థులకు ఉపయుక్తంగా హాస్టల్ గదులను నిర్మించి అందించాలని కోరారు. విద్యార్థులకు ఉపయుక్తంగా ఒక్కో సంస్థ 10 గదులను నిర్మించి ఇవ్వాలని కోరారు. దీనికి అమిర్ అల్వి సానుకూలంగా స్పందించారు.

అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ ఇంజనీర్స్(ఇండియా) గౌరవ కార్యదర్శి డి.ఎస్ ఆనంద్(షాప్జి) , గ్లోమార్స్ 2019 సదస్సు చైర్మన్ , డిప్యూటి డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఎస్.సత్యనారాయణ మూర్తిలతో సమావేశమయ్యారు. వర్సిటీలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. వర్సిటీ ప్రతిపాదనల పట్ల వీరు సానుకూలంగా వ్యవహరించారు. అదే విధంగా పరిశ్రమల నుంచి వర్సిటీలో ఒక ప్రత్యేకమైన ఇండస్ట్రియల్ చయిర్‌ను ఏర్పాటు చేయాలని వీసీ ప్రసాద రెడ్డి ప్రతిపాదించారు. దీని ద్వారా వర్సిటీలో ఒక ఆచార్యుని నియామకం జరిపి, విభాగానికి సేవలు అందించాలని ప్రతిపాదించారు. వీరి ఎంపిక ప్రక్రియలను సంబంధిత సంస్థలు జరపాలని, వేతనాలు సంస్థలు అందించాలన్నారు. తద్వారా పరిశ్రమలు విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఈ ప్రతిపాదన పట్ల పరిశ్రమల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో మెరైన్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు ప్రసాద్, ఆచార్య బాల ప్రసాద్, ఆచార్య పడాల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంస్థల ప్రతినిధులను వర్సిటీ తరపున వీసీ సత్కరించారు.



కోరమండల్ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిర్ అల్విని సత్కరిస్తున్న వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఐఎంఐ, గ్లోమార్స్ ప్రతినిధులను సత్కరిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

# గుళికల మందుతో కౌలు రైతు ఆత్మహత్యా యత్నం



చోడవరం: తురువోలు గ్రామానికి చెందిన కౌలు రైతు డేగల బాల(36) బుధవారం మధ్యాహ్నం గుళికల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కళ్లం వద్ద అపస్మారక స్థితిలో ఉన్న అతనిని కుటుంబ సభ్యులు గమనించి, వెంటనే చోడవరం సిహెచ్.సికి తరలించి ప్రాధమిక చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు చేరుకుని ఆత్మహత్యకు గల కారణాలపై వివరాలు అడిగి తెలుసుకుని అనంతరం మెరుగైన వైద్యానికి అనకాపల్లి ఎన్.టి.ఆర్. ఆసుపత్రికి తరలించారు. పంటలకు తగినట్టుగా వర్షాభావ పరిస్థితులు లేకపోవడం, ఆర్థిక కారణాలు వలన కలత చెంది ఆత్మహత్యాయత్నంకు పాల్పడినట్టు తెలిసింది.



బ్రహ్మకుమారీస్ సిస్టర్స్ ఆధ్వర్యములో విఎంఆర్‌డిఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావుకు రక్షా బంధనం చేశారు. ఈ సందర్భముగా ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్షాబంధనం అనేది సోదర, సోదరీ బంధానికి, అనుబంధానికి మరియు అనురాగానికి ప్రతీక అని పేర్కొన్నారు.

పవిత్ర రక్షాబంధన్ మహోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వైసీపీ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్‌కు బ్రహ్మకుమారీస్ సోదరులు తిలక ధారణ చేసి రక్షను కట్టారు. అనంతరం స్వీట్లు తినిపించి ఆశీస్సులు అందజేశారు. ఎంతో పవిత్రతతో ఆశీస్సులు అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సన్నాహాలు

చోడవరం: చోడవరం పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. చోడవరం పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం, కోర్టుల సముదాయాలతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు.మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఫ్యాక్టరీ ఎం.డి. కె.ఆర్. విక్టర్ రాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఇందుకోసం ఫ్యాక్టరీ మెయిన్ గేటు నుంచి రెండవ గేటు వరకు వివిధ రకాల జెండాలుతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు.

## శ్రీనివాస క్షేత్రంలో శ్రావణ నక్షత్ర పూజలు

చోడవరం: పట్టణంలోని కోపరేటివ్ కోలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో బుధవారం శ్రవణా నక్షత్రం సందర్భంగా హెూమపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతారామాఛార్యులు, వెంకటవాసు ఆధ్వర్యంలో హెూమ పూజ నిర్వహించి అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## పర్యాటక శాఖ భూములు, ప్రాంతాలను సందర్శించిన ఎపిటిఏ మరియు ఎండి ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: రుషికొండ బీచ్‌ను మరింత అభివృద్ధి చేయాలని సి.ఇ.ఓ.ఎపిటిఏ మరియు ఎండి ప్రవీణ్ కుమార్ పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రుషికొండ, పర్యాటక శాఖ భూములను ఆయన సందర్శించారు. రుషికొండలో వాటర్ స్పోర్ట్స్ స్థలంను ఎక్కడ కేటాయించారో ఆ స్థలాన్ని ఆయన సందర్శించారు.

రుషికొండలో జరుగుచున్న బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పనులను పరిశీలించి పర్యాటక శాఖ అధికారులకు సూచనలు జారీచేశారు. ఆయన విశాఖపట్నంలో ఉన్న సమయంలో రుషికొండలో అభివృద్ధిని పరిశీలించి బీచ్ ను మరింత అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. పిపిపి మోడ్ లో ఏర్పాటు చేసిన సిటీ ఆఫ్ డెస్టినీ ప్రాజెక్టును ఆయన సందర్శించారు.

అనంతరం పర్యాటక శాఖకు సంబంధించిన భూములను ఆయన సందర్శించి ఆ భూముల్లో ఏ ఏ ప్రాజెక్టు లు అనుకూలమో ఆయన పరిశీలించారు.

ఈ పర్యటనలో పర్యాటక శాఖ ఇడి సత్యనారాయణ, ఇడి ప్రాజెక్టు మూర్తి ఆర్.డి. జె. రాధాకృష్ణమూర్తి, పర్యాటక శాఖ అధికారి పూర్ణిమాదేవి, డివిజనల్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి, కె. అశోక్, డిఇ సత్యనారాయణ, డివిఎం సుధాకర్, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మా అబ్బాయి పెళ్లికి రండి



విజయవాడ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని తమ కుమారుని వివాహ వేడుకకు ఆహ్వానిస్తున్న వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి డా. కిల్లి కృపారాణి దంపతులు

## 10 వ తారీఖు వరకు లైసెన్సు మరియు ఆర్.సి.కార్డుల జారీ

### ఉప రవాణా కమిషనర్

విశాఖపట్నం: ఉప రవాణా కమీషనర్ విశాఖపట్నం వారి కార్యాలయ పరిధిలో ఆర్.సి మరియు లైసెన్స్ కార్డులు ఈ నెల 10.08.2019 వరకు జారీ చేసినట్లు తెలియజేయడమైనది. ఆగస్టు 20 వ తేదీ లోపల లైసెన్సు మరియు ఆర్.సి.కార్డులు అందని వారు తమ కార్డు స్టేటస్ ను మా వెబ్ సైట్ https://aprtacitizen.epragathi.org నందు ట్రాక్ యువర్ స్మార్ట్ కార్డు స్టేటస్‌లో మీ యొక్క స్మార్ట్ కార్డు స్టేటస్ చెక్ చేసుకోవచ్చును సంబంధిత కార్డు స్పీడు పోస్టు వివరములు తెలుస్తాయి. ఈ వివరములతో మీ దగ్గరలో ఉన్న పోస్టు ఆఫీసును సంప్రదించి కార్డు పొందవలెను.

ఆగస్టు 20 వ తేదీ తర్వాత కార్డును పొందని వారు రవాణా శాఖ కార్యాలయంలో 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఆధార్ మరియు ఇతర గుర్తింపు పత్రములతో స్వయంగా సంప్రదించి కార్డును పొందవచ్చును. అంతే కాకుండా ఆర్.సి. మరియు లైసెన్సు పొందలేనివారు సంబంధిత చిరునామాలో ఉందని యెడల తిరిగి మా కార్యాలయంనకు వచ్చు ఆర్.సి. లేదా లైసెన్సు కార్డులను మీ యొక్క ఆధార్ లేదా ఇతర గుర్తింపు పత్రములను తీసుకొని మా కార్యాలయంలో పైన పేర్కొనిన సమయంలో పొందవచ్చునని తెలియజేయడమైనది.

# వాలెంటర్లుకు అర్హతపత్రాలు అందజేత



పరవాడ:సెక్టార్-1 స్టీల్ క్లబ్ లో నిర్వహించిన 55,56,57వ వార్డ్ వాలంటీర్స్ శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమానికి మన ప్రియతమ నాయకులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అభ్యర్థులకు జాయినింగ్ లెటర్స్ అందించారు.

అనంతరము అయన మాట్లడుతూ ప్రతి ఒక్క వాలెంటరు సేవా దృక్పదముతో పని చేయాలనీ అన్నారు. ఈ కార్య క్రమంలో వార్డ్ అధ్యక్షులు బట్టు సన్యాసిరావు, దాడి నూకరాజు, పూర్ణశర్మ, ఎం.పి. రెడ్డి, సవాడా అప్పలరెడ్డి, దావూద్, ఈసరపు వెంకట్రావు, కుర్రామ్ అప్పారావు,వెంకటరెడ్డి,బట్టు అప్పలరెడ్డి, కె.వినోద్ కుమార్, జె. చిరంజీవి పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

## ఆశావర్కర్ల సమావేశం

భీమునిపట్నం: తగరపువలస సిఐటియు ఆఫీసులో ఆశావర్కర్ల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు నాయకులు ఆర్.ఎస్.ఎన్. మూర్తి కె. ద్రాక్షామని ఐద్వా జిల్లా కార్యదర్శి కె నాగరాణి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశావర్కర్ల నాయ కులు 2019 జనవరి నుండి ఆశాలకు ఎ వంటి పారితోషికాలు గౌరవ వేతనాలు చెల్లించలేదని పని భారం విపరీతంగా పెంచారని కనీసం గ్రామాల్లో తిరగడానికి కూడా చార్జీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కొత్త జాబ్ చార్ట్ పెట్టి మరింత వేధింపులే కాక వేతనం కూడా కోత విదిస్తే ఎలా వారు వాపోయారు వెంటనే దాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అశాలు అనేక సంవత్సరాలు పోరాడి సాధించిన సంక్షేమ పథకాలు భవిష్యత్తు లో కొనసాగించాలని ,ఆశా లకు పని భద్రత కల్పించి కార్మికులుగా గుర్తించి ఇన్సూరెన్స్ పి.ఎఫ్ ఈ. స్.ఐ. సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆశాలను ఇబ్బంది పాలు చేస్తే పోరాటంలోకి రావల్సి వస్తుందని ముక్త కంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి ఈ మంగ వేణి బి పోలమ్మ జి సన్యాసమ్మ కనక రత్నం దేవీ రామయ్య అమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇగ్నో అడ్మిషన్ల గడువు ఆగస్టు 27

**అడ్మిషన్ల చివరి తేదీ ఆగస్టు 27, 2019 వరకు పొడిగింపు**
**భారీవర్షాలు, వరదల కారణంగా గడువు పెంపు**
**ఎస్సీ/ఎస్టీ లకు అడ్మిషన్ ఫీజు మినహాయింపు**

విశాఖపట్నం : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జూలై 2019 కి గాను అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరణకు చివరితేదీని పొడిగించారు. ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాలు, వరదల కారణంగా సకాలంలో అడ్మిషన్లు పొందలేనివారికి ఊరట కల్గిం చేలా విశ్వవిద్యాలయం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు సర్టిఫికేట్, డిప్లొమా, పి.జి.డిప్లొమా, డిగ్రీ మరియు పి.జి. కోర్సులలో ప్రవేశాలకు చివరితేదీ ఆగస్టు 27, 2019. ఇగ్నో అందించే వివిధ సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులలో చేర డానికి ఆసక్తిగల విద్యార్థులు ఈ గడువుపెంపును వినియోగించుకోవాల్సిందిగా విశ్వవిద్యాలయం కోరుతోంది.

## విద్యార్థులకు అవగాహన

భీమునిపట్నం: తగరపువలస శ్రీ కృష్ణ డిగ్రీ కళాశాలను భీమిలి ఎస్ ఐ సంతోష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఫేస్‌బుక్, వాట్సప్ వినియోగం వలన నష్టాలు, బ్యాంక్ అకౌంట్ నెంబర్స్ అపరిచిత వ్యక్తులకు ఇవ్వకుండా ఉండ వలసిన జాగ్రత్తలు వివరించారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తు కోసం హెల్మెట్లు ధరించకుండా వాహనములను నడప రాదని అవగాహనా కల్పించారు, తల్లి దండ్రులు చెప్పే విధంగా నడుచుకోవాలని అనేక సూచనలు సలహాలు విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.నరసింగరావు ప్రిన్సిపల్ జె.సతీష్‌కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల మధ్య పలు విభేదాల పై ఘర్షణ

### పలువురికి తీవ్ర గాయాలు



యానాం : యానాం శివారు ప్రాంతమైన సావిత్రి నగర్ లోని ఇరు వర్గాల మధ్య ఏర్పడిన పలు రాజకీయ విభేదాల కారణంగా జరుగుతున్నటు వంటి ఘర్షణలు దారి కాసి మరిసినీ పక్కిలో కొట్టే విధంగా మారాయి స్థానిక సావిత్రి నగర్ గ్రామ పెద్ద కాలాడి శ్రీను (కబీర్ సీను) ఉదయం అదే గ్రామంలో ఉన్న కొట్టు వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా దారిలో కాపుకాసి ఒక్కసారిగా దాడి చేశారని దీంతో తప్పించుకునే ప్రయత్నంలో చుట్టుముట్టడంతో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో తీవ్ర గాయాలపాలయ్యాను అని కాపాడేందుకు వచ్చిన తన భార్య కాలాడి వెంకట లక్ష్మీ ను సైతం దారుణంగా కొట్టారని బాధితుడు వాపోయారు స్థానికులు హుటా హుటిన యానం సామాన్య ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో శ్రీను తన భార్య ఇద్దరి కి వైద్యులు పథమ చికిత్స నిర్వహించి కబీర్ శ్రీనుని మెరుగైన వైద్యం కోసం వైద్యులు కాకినాడ తరలించారు ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి ఇస్తున్నట్లు తెలిసింది.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

నాతవరం : ఈ నెల 15వ తేదీన నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ మండలంలోని పి.జగ్గంపేట, పికెగూడెం గ్రామాల్లో పర్యటించనున్నారని నాతవరం వైసిపి మండలాధ్యక్షులు శెట్టి నూకరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సమస్యలు నేరుగా ఎమ్మెల్యే తెలుసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఉన్న పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలతో పాటు పలు ప్రభుత్వ శాఖల పనితీరును స్వయంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.

## స్థానికులకు టూరిజంలో ఉద్యోగాలు ఇవ్వాలి




ఎమ్మెల్యే ఫాల్గుణ

అరకులోయ : ఆంధ్రప్రదేశ్ పర్యాటకశాఖ వారి ఆధ్వర్యంలో విశాఖపట్నం రుషికొండ టూరిజం గోష్టిలో జరిగిన ప్రాంతీయ సమావేశంలో అరకు ఎమ్మెల్యే చెట్టి.పాల్గుణ పాల్గొని ఆయన ఈ సందర్భంగా పర్యాటకశాఖ ముఖ్య అధికారులతో మాట్లాడుతూ, అరకులోయ పరిసర ప్రాంతల్లో వున్న జలపాతాలు, గృహాలను అభివృద్ధి చేయాలని అధికారులకు కోరడం జరిగింది.

టూరిజంలో స్థానిక యువతి, యువతకు మాత్రమే ఉద్యోగ అవకాశలు ఇవ్వాలని కోరడం జరిగింది.

## 500 అడుగుల జాతీయ జెండా నమూనా విడుదల




ముందుగా నమూనా బుదవారం అవంతీ ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్ విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల రామారావు,యువజన విభాగం అధ్యక్షులు భింగి హరికిరణ్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయుడు,విద్యార్థి విభాగం భీమిలి ఇన్ చార్జ్ కొయ్య. రామక్రిష్ణ, శిల్లా.వంశి రెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వై.యస్. ఆర్.విద్యార్థి విభాగం మరియు యువజన విభాగం ఆధ్వ ర్యంలో ఆగష్టు 15 గురువారం 500 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన చేయుచున్నారు. ఈ కార్య క్రమానికి

## రోగగ్రస్తునికి ఆర్థిక సహాయం



విశాఖపట్నంః బుధవారం విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 26వ వార్డు, కల్లుపాకలులో నివసిస్తున్న అద్దిపిల్లి వెంకట అప్పారావు, (50 సంలు) టిబితో బాధపడుచున్నారు. ఆయన భార్య గత 3 సంవత్సరాల క్రితం చనిపోయినది. ఇద్దరు కుమార్తెలు ప్రభుత్వ పాఠశాలలో చదువు చున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే స్పందించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 3,000/- ఆర్థిక సహాయం చేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,01,116/-విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూర్పు గోదావరి జిల్లా మండపేట గ్రామానికి చెందిన వి.వి.వి. యస్.ఆర్.కె.వాసు చౌదరి రూ.1,01,116/- విరాళము దేవస్థానం ఏఈవో రమేష్ బాబు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో శ్రావణ పౌర్ణమి రోజున వాసు చౌదరి,సీతా రత్నం పేరుల మీద అన్నదానం జరిపించవలెనని కోరారు. ఈ సందర్భంగా దాతలను ఏసి రమేష్ బాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఆర్వో తులారాముడు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎల్.శివ శంకర్‌ని కలిసి అరకు శాసన సభ్యులు చెట్టి ఫాల్గుణ వినతిపత్రం ఇచ్చారు. అరకులోయలో ఒక్కటే ఆధార్ కేంద్రం ఉందని, ఇది గిరిజనులకు పూర్తి స్థాయిలో సరిపోవడం లేదని వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి గిరిజనులు వచ్చి ఆధార్ పొందడం జరుగుతోందని వివరించారు. గిరిజనులకు ఉపయుక్తంగా అరకు నియోజకవర్గ పరిధిలో మరిన్ని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. గిరిజనుల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు పెద్దామనసుతో అర్థం చేసుకుని ఆధార్ కేంద్రాల సంఖ్య పెంచాలని కోరారు.

## పెట్రోల్ బంకు తెరువక వాహనదారులు ఇక్కట్లు



అనంతగిరి : అనంతగిరి మండలంలో గల ములియగూడ గ్రామం పెట్రోల్ బంకులో పెట్రోల్ లేక మోటార్ వాహనదారులు, పర్యాటకులు నానా అవస్థలు పడుతున్నారు. శృంగవరపుకోట దాటితే ఆనంత గిరి మండలంలో ములియగూడ లో బంకు కలదు. ఈ బంకు చాలా కీలకం కావడం విశేషం. కారణం ఈబంకు తరువాత పెట్రోలు, డీజిల్, కావాలంటే ఒకవైపు అరకులోయ వెళ్ళాలి లేదా శృంగవరపుకోట వెళ్ళాలి.

## 17న క్రిటికల్ కేర్ మెగా కాన్ఫరెన్స్



విశాఖపట్నం : ఈనెల 17, 18 తేదీల్లో నోవాటెల్ హోటల్‌లో ఎస్‌జెడ్‌సిసి 2019 ఆధ్వర్యంలో ఐదవ సౌత్‌జోన్ క్రిటికల్ కేర్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించనున్నట్లు డాక్టర్ టి.మోహన్, యస్.మహరాజ్, కార్యదర్శి డాక్టర్ ఎ.మోహన్ రావులు అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కాన్ఫరెన్స్‌కు 5 రాష్ట్రాల నుంచి సుమారు 700 మంది డాక్టర్లు, వైద్య శాఖల డైరెక్టర్లు, వైద్య విజ్ఞానవంతులు పాల్గొంటారన్నారు. క్రిటికల్ కేర్‌పై పలు నూతన విధానాలు తదితర అంశాలను చర్చించునున్నట్లు అన్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో వర్క్‌షాప్స్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## సచివాలయ మెటీరియల్ అందజేత



నర్సీపట్నం : నర్సీపట్నంలోని శారదానగర్‌లో గల విన్నర్స్ కాంపిటేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో నర్సీపట్నం గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాలు అయినా గ్రామ సచివాలయం సంబంధించిన మెటీరియల్‌ను విన్నర్స్ కాంపిటేటివ్ అకాడమీనిర్వాహకులు పి.అర్జున్, ఎవి. రమణ ఆధ్వ ర్యంలో గ్రంథాలయ నిర్వహణ అధికారి రాజబాబుకు అందజేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువతీ యువకులకు ఈ కాంపిటీటివ్ పుస్తకాలు ఉపయోగపడతా యని ఉద్దేశంతో గ్రంథాలయానికి అందజేసి నట్టు న్యూ విన్నర్స్ కాంపిటేటివ్ అకాడమీ నిర్వా హకులు తెలిపారు. సుమారు 20 పుస్తకాలను గ్రంథాలయానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, సతీష్, సత్తిబాబు, కుమార్ పాల్గొన్నారు.

## పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.10,000లు ఆర్థిక సహాయం



విశాఖ సిటీః విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 26వ వార్డు కల్లుపాకలు, అంగన్వాడీ సెంటర్ ఎదురుగా నివసిస్తున్న కాకర తాతా రావు, (70సంలు,) రిక్షా నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఆయన భార్య కూడా గత 5 సంల క్రితం చనిపోయారు. కుమారుడు కాకర అప్పారావు, (30సంలు) గత మూడు నెలల నుంచి పక్షవాతంతో భాధ పడుతూ మంచాన పడ్డారు. అప్పటి నుండి ఆయన కష్టంపైనే ఆ కుటుంబం జీవనం సాగిస్తున్న తరుణంలో వారి కుటుంబ పరిస్థితిపై స్పందించిన విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000/- ఆర్థిక సహాయం చేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటామని మరియు పింఛను ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

## ఒక్క రూపాయికే ఫసల్ బీమా



కోటవురట్ల : ఫసల్ భీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో సోమ శేఖర్ సూచించారు. బుధవారం మండలంలో పాముల వాక గ్రామంలో రైతు లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లంతా త్వరితగతిన ఫసల్ బీమాలో చేరా లన్నారు. కేవలం ఒక్క రూపాయితోనే ఈ బీమాను పొందవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాములవాక మాజీ సర్పంచ్ వైసిపి నాయకులు శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## కోస్టల్ జాగ్వార్ వెస్సెల్ అగ్నిప్రమాదంపై
# సమగ్ర దర్యాప్తు జరిపించాలి : సీపీయం డిమాండ్

విశాఖపట్నం : ఈనెల 12న విశాఖ హార్బర్ సముద్ర తీరాని (కోస్ట్ గార్డ్)కి 3 నాటికల్ మైళ్ల దూరంలో కోస్టల్ జాగ్వార్ వెస్సెల్ అగ్నిప్రమాదానికి గురైన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు సిహెచ్‌నరసింగరావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 'సరిగ్గా ఈ ఘటన డాల్ఫిన్ నోస్ వద్దగల సింగిల్ పాయింట్ మూరింగ్ (ఎస్‌పిఎం)ఆయిల్ జెట్టీ దగ్గర జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ జెట్టీ వద్ద ఎలాంటి ప్రమాదం జరిగినా దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్)కు క్రూడ్ ఆయిల్ సరఫరా చేసే బాధ్యతను వైజాగ్ పోర్టు ట్రస్ట్ (విపిటి) నిర్వహిస్తున్నది. కానీ పోర్టు ట్రస్ట్ ఈ క్రూడ్ ఆయిల్ సరఫరాను విదేశీ సంస్థకు చెందిన కొమాకో అనే ప్రైవేట్ సంస్థకు లీజుకివ్వడం జరిగిందన్నారు. ప్రైవేట్ సంస్థలు వెస్సెల్స్ నిర్వహణలో అనేక లోపాలున్న విషయం ఈ ప్రమాదం వల్ల విధిమవుతుందన్నారు. సమగ్రమైన దర్యాప్తు ద్వారా వెస్సెల్ లోపం వల్ల ప్రమాదం జరిగింది..లోపం ఏమిటన్నది ప్రజలకు తెలియజేయాలి. సముద్ర తీరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యాన కోస్ట్‌గార్డ్, పోర్టు నిర్వహణలో మెరైన్ ఇంజినీరింగ్, తూర్పునౌకాదళం (ఇఎన్‌సి) ఆధ్వర్యాన నావికాదళాలు మధ్య సమన్వయం పెంపొందించా అగ్ని ప్రమాదాన్ని నివారించడంలో ఆలస్యం జరిగిన కారణంగా టగ్ పూర్తిగా అగ్నికి ఆహుతైపోయిందని తెలిపారు. వీరిమధ్య సమన్వయం సక్రమంగా ఉందా? లేదా? అన్నది దర్యాప్తు జరగాల్సి ఉందన్నారు. ప్రయాణిస్తున్న వెస్సెల్‌లో మొత్తం ఎంతమంది ఉన్నారో సంఖ్య వివాదాస్పదంగా మారింది.. 20 నుంచి 30 మంది వరకూ ప్రయాణించినట్లు పత్రికల్లో వార్తలొస్తున్నాయన్నారు. 20 మందే ప్రయాణించాల్సిన వెస్సెల్‌లో కెపాసిటీకి మించి ఉండడానికి అనుమతులు ఎవరిచ్చారు? ఇలా అధికంగా ప్రయాణించడానికి అనుమతి ఎవరిచ్చారు? దానికి బాధ్యులెవరు? తీరం నుంచి వెళ్లిన ప్రతి ఒక్కరి పేరు, విశాఖ తీరానికి వచ్చిన వారి పేర్లు నమోదవుతున్నాయా? లేదా? దర్యాప్తు ద్వారా వెల్లడి కావాల్సి ఉందన్నారు.. అది లేని యెడల అసాంఘిక శక్తులు/ఉగ్రవాదులు సహా ఎవరైనా ప్రవేశించే అవకాశం ఉందన్నారు. మొత్తం ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, విదేశానికి చెందిన ప్రైవేట్ కొమాకో సంస్థకు లీజుకిచ్చిన తర్వాత ఆయిల్ దొంగతనాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని, ప్రైవేట్‌కు లీజులివ్వడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

# అంగాన్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు డిమాండ్




అరకులోయ : అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సిఐటియు డిమాండ్ చేస్తుంది. మంగళవారం అరకులోయ గిరిజన భవనంలో ఆంధ్రపదేశ్ అంగ న్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అరకు ప్రాజెక్టు 5 వ,మహాసభ,నాగమ్మ ఆధ్యక్షతన జరిగింది.ఈ సభకు ముఖ్య అథిదిగా సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి వి.ఉమా మహేశ్వరావు మాట్లాడుతూ,అంగాన్ వాడీలకు ప్రమోషన్లు నెలకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అలాగే పనిభారం తగ్గించాలని అన్నారు. అలాగే 4 నెలల వేతానాలు లేక ఆర్థిక పరంగా ఇబ్బంది పరిస్తితిలో ఉన్నారని అన్నారు. కాబట్టి రాష్ట్రంలో గల అంగాన్ సిబ్బంది అందరు ఐక్య పోటానికి సిద్దం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, నిర్మల, నాగమ్మ, అప్పలమ్మ, మహాలక్ష్మి, సీత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోడు వ్యవసాయం చేస్తున్న రైతులకు వెంటనే ఫారెస్ట్ పట్టాలు ఇవ్వాలి

## సీపీఎం నాయకులు కె.సింగులు



ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ కాశీ పట్నం ఏరియా నాయకులు, కె,సింగులు, ఎమ్.కృష్ణ

అనంతగిరి : అనంతగిరి మండలంలో గల కాశీపట్నం పంచా యతీ మండపాక గ్రామంలో గల గిరిజనులు చిరకాలం నుంచి పోడు భూమి సాగు చేసుకుని జీవించున్నా మని కానీ నీ ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఆపిల్ నోటీసులు మాకు వచ్చేయ్ అని దీనికి నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండ మండ పత్తి గ్రామ అ ఆ లు సాగు చేస్తున్న రైతులు కాశీపట్నం పంచాయతీ మెయిన్ రోడ్డు వద్ద నుంచి రాలిగా వెళ్లి మరియు ధర్నా నా రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా కాశీపట్నం సిపిఎం పార్టీ ఏరియా నాయకులు కె.సింగులు, ఎం.కృష్ణ మాట్లాడుతూ వనపర్తి గ్రామంలో పోడు భూములు సాగుచేస్తున్న గిరిజన రైతులు పూర్వం నుంచి సుమారు 40 సంవత్సరాల నుంచి చేస్తు న్నారని తప్పుడు సర్వేలు చేసి ఇ ఫారెస్ట్ రెవెన్యూ అధికారులు వల్ల పోడు భూములు సాగుచేస్తున్న లబ్ధిదారులకు పట్టాలు మంజూరు చేయకుండా ఆపిల్ నోటీస్ ఇచ్చారని పోడు భూములు లబ్ధిదారులు సమక్షంలో గ్రామ సభ నిర్వహించి, రీ సర్వే చేయించి పోడు భూములు చేస్తున్న గిరిజన రైతులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు భూమి సాగు చేస్తున్న లబ్ధిదారులకు ఫారెస్ట్ అధికారులు చేత వేదింపులు లేకుండా చేయాలని కేసులు నమోదు చేయరాదని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వము తక్షణమే పోడు వ్యవసాయము చేస్తున్న లబ్ధిదారు లను గుర్తించి మండపర్తి గ్రామస్తులకు పోడు భూమి పట్టాలు ఇప్పించాలని వారు కోరారు.

ఈనెల 19న విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కి స్పందన కార్య క్రమంలో పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు జి.దేవుడు, ఎమ్.గంగరాజు, గిరిజన సంఘం నాయకులు డి.కన్నబాబు, సిహెచ్.దేముడు జి.చినబాబు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో 'వనం-మనం' కార్యక్రమం






విశాఖసిటీ : స్థానిక సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల యందు బుధవారం వనం-మనం కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-1 మరియు యూనిట్-2 వారు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1 పీవో డా.దీప్తి మరియు యూనిట్-2 పీవో ఎస్.రాజేష్ పాల్గొని మొక్కలు నాటడం అనేది చాలా అవసరమని, దీని ద్వారా కాలుష్యాన్ని తగ్గించగలం అని పేర్కొన్నారు. అందరూ కనీసం ఒక్కొక్క మొక్కను నాటాలని తెలియజేశారు.

# లాడ్జిలలో విస్తృత తనిఖీలు

## లాక్‌బుక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ స్వరూపా



విశాఖపట్నం : స్వాతంత్ర్య వేడుకల్లో బాగంగా నగరంలో ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగ కుండా ముందస్తు చర్యల్లో బాగంగా తమపరిధి లో ఉన్న టల్స్, లాడ్జ్ లతో తనిఖీలు చేపట్టడం జరిగిందని వెస్ట్ సబ్ డివిజన్ ఎసిపి స్వరూపా తెలియజేశారు. ఈమేరకు జీవీఎంసీ పరిది కంచరపాలెం, మాధవధార, ఎన్ఏడీ కొత్తరోడ్ తదితర ప్రాంతల్లో నిర్వహిస్తున్న లాడ్జ్ లలో బుధవారం ఆమే విస్తృత తనిఖీలు నిర్వహిం చారు. ఈమేరకు ఆయా లాడ్జ్ లలో నిర్వహిస్తున్న లాక్ బక్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితులు లాడ్జ్ లో గది కావలని వస్తే తక్షణం సమీప పోలీసు లకు సమాచారంఅందించాలని సూచించారు. ఎటువంటి ప్రూఫ్స్ లేని వారికి గదులు అద్దె కు ఇవ్వరాదని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం పలు కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు అవుట్ పోస్టలను పరిశీలించిన ఆమే పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహన దారులవద్ద సరైన దృవ పత్రాలు లేకపోతే తక్షణం ఆయా వాహనా లను సంబందిత పోలీస్ స్టేషనుకు తరలించాలని సిబ్బందికి అదేశించారు. రాత్రి గస్తీ ముమ్మరంగా నిర్వహించాలని ఆయా స్టేషన్ సిఐఎస్ఐలకు సూచించారు. సిబ్బంది నిర్వహిస్తున్న గస్తీ ను నేరుగా తాను పర్యవేక్షిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ స్టేషన్ ఎస్ఐ సునీత సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తికి పదునుపెట్టాలి

## యలమంచిలి సిఐ నారాయణరావు



అచ్యుతాపురం : విద్యార్థుల్లో ఉన్న మేధాశక్తికి పదునుపెడితే ఉన్నత లక్ష్యాలను సాదించవచ్చుని యలమంచిలి సిఐ వి నారా యణరావు అన్నారు. బుధవారం స్థానిక పోలిస్ స్టేషన్ ఆవరణలో పోలీసులు ఆద్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా మండలంలో విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో పాల్గొని మాట్లాడారు .పోటీప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు .స్థానిక ఎస్ఐ జి లక్ష్మ ణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని అలవర్చుకుని తల్లిదండ్రుల ఆశయ సాధనకు క ృషిచేయాలన్నారు .అనంతరం క్విజ్ పోటీల్లో విజేతలు జగ్గన్నపేట, పూడిమడక గ్రామ విద్యార్థులకు సిఐ నారాయణరావు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో స్థానిక పోలిస్ సిబ్బంది వీర్రాజు ,మండలంలో పలు గ్రామల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బస్సు పాసులు, పుస్తకాలు పంపిణీ




భీమునిపట్నం : లచ్చుబుగత ఎల్లయ్య నాయుడు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు పాత్రికేయులు లచ్చుబుగత గణపతి 50 మంది విద్యార్థులకు బుక్స్, పెన్నులు, సెయింట్ అన్స్ ఎయిడెడ్. ప్రాధమిక పాటశాల వంద మంది విద్యా ర్థులకు ఉచిత. బస్సు పాసులు పంపిణీ చేశారు. సెయింట్ అన్స్ ఎయిడెడ్. ప్రాధ మిక పాఠశాల కో ఆర్డినేటర్ సిస్టర్ ధామస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణపతి మాట్లాడుతూ మానాన్న మండలంలోని మునసుబుగా పని చేయ డమే కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఆయన స్ఫూర్తితో నేను ఇప్పటికీ పనిచేస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు చాలా మంది పిల్లలు తల్లిదండ్రులను గౌరవించడం లేదని, తల్లిదండ్రులు ఉంటేనే మనం ఉన్నామనే సంగతి ప్రతీ ఒక్కరూ గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు మాట్లాడుతూ .కుల,మత భేదం లేకుండా ప్రతీ ఒక్కరూ కలిసి ఉండాలనీ . మంచి మనసుతో చేసిన సేవలు ఆ సేవలు పొందిన వారికి సంతోషం ను ఇస్తుందని అన్నారు. భీమిలి సెంటినియల్ లయన్స్ క్లబ్ సినియర్ సభ్యులు బాలసుబ్రహ్మణ్యం మాట్లా డుతూ ప్రతీ ఒక్కరూ బిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉండాలని అన్నారు. కలిసి కట్టుగా ఉంటే ఏదైనా సాధించగలరనీ చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ విలేఖరి రంగధామం మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలనీ అన్నారు. అలా గుర్తుకు ఉంచుకుని ఈనాడు మీకు ఈవిధంగా పుస్తకాలు, బస్సు పాసులు పంచడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో భీమిలి సెంటినియల్ లయన్స్ క్లబ్ అధ్య క్షులు చాగంటి సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ ఎం.లక్ష్మణరావు, సిబిఎం స్కూల్ ఉపాధ్యాయులు రామానాయుడు, సెంట్ ఏన్స్ స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు రాజశేఖర్, ఆదర్శహిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణా రావు,చురకల రమణ ఆర్ టీ సి దిపో మెనేజ్రు తదితరులు మాట్లాడారు. వాఖ్యాతగా తెలుగు ఉపాధ్యాయులు గౌరీ శంకర్ వాఖ్యాతగా వ్యవ హరించారు.

# టీవీ5 స్టాఫ్ రిపోర్టర్ కాసారపు తాతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు



పెద్దాపురం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీవీ5 స్టాఫ్ రిపోర్టర్ కాసారపు తాతాజీ మృతి పట్ల పెద్దాపురం నియోజకవర్గ పాత్రికేయులు బుధవారం పెద్దాపురం డివిజనల్ సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో పెద్దాపురం నియోజకవర్గ టీవీ5 ఎస్.ఎల్.రెడ్డి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో నియోజకవర్గ పాత్రికేయులు పాల్గొని తాతాజీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో అంకిత భావంతో విధులు నిర్వర్తించి ప్రమాదవశాత్తు మృతి చెందిన తాతాజీ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కలుగజేయాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం, సామర్ల కోట ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పెద్దాపురం తాతాజీ కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందిం చాలని ఆర్డీవో ఎస్.మల్లిబాబుకు వినతిపత్రం అందజేశారు.

# చీటీల పేరుతో టోకరా

- సుమారు 90 లక్షల సొమ్ముతో ఉడాయించిన వ్యక్తి
- ఎయిర్ పోర్ట్ పోలీసులను ఆశ్రయించిన బాధితులు



విశాఖ : న్యూ కరాస ప్రాంతానికి చెందిన పైడి విజయ్ కుమార్ అనే వ్యక్తి చీటీల పేరుతో బాధితులు చెల్లించిన సుమారు 90 లక్షల సొమ్ముతో ఉడాయించాడని ఆరోపిస్తూ బుధ వారం బాధితులు ఎయిర్ పోర్ట్ పోలీసు లకు పిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. న్యూ కరాస వద్ద నివాసముంటున్న పైడి విజయ్ కుమార్ గత 10 సంవత్సరాలనుండి చీటి పాటలు నిర్వహిస్తున్నాడు. స్థానికుడు కావడంతో కొంతమంది అతడి వద్ద లక్ష, రెండు లక్షల చీటీలు వేశారు. ఈక్రమంలో 20 నెలలకు గాను 19 నెలల వరకు చీటీ సొమ్ము చెల్లించారు. గత మార్చి నేలనుండి చీటీ పాట పాడినవారికి నగదు చెల్లించక పొవడంతో పాటుగా 20 పూర్తవు తుందని తమ చీటీ సొమ్ము చెలించాలని బాదితులు అతడిని నిలదీశారు. అయితే అప్పటి నుండి ఇప్పటి వరకు అతడి ఆచూకీ లభ్యం కాకపోవడంతో తాము నష్ట పోయామని గమనించి పోలీసులను ఆశ్రయించామని బాదితులు అంటునారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

## విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్న ప్రభుత్వ కార్యాలయాలు



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో నేడు జరగనున్న 73వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరిపాలన అధికారి శివరాజ్ మీనా తెలిపారు. స్థానిక జియంసి బాలయోగి క్రీడామైదానంలో జాతీయ పతాకాన్ని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మాత్యులు మల్లాడి కృష్ణారావు ఆవిష్కరించనున్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో కళకళలాడు తున్నాయి.



ఢిల్లీలో గౌరవ రాష్ట్ర పర్యాటక, క్రీడాశాఖ మంత్రి ముత్తంశెట్టి.శ్రీనివాసరావు, కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ సింగ్ పటేల్ ను మర్యాద పూర్వకంగా రాజ్య సభ సభ్యులైనటువంటి విజయ్ సాయి రెడ్డి ఆధ్వర్యంలో కలవటం జరిగింది. ఈ సందర్భం గా మంత్రి అవంతి శ్రీనివాస రావు మాట్లాడుతూ 2014-15, 2015-16, సంవత్సరాల్లో స్వదేశ్ దర్శన్ కింద 3 ప్రాజెక్టులు, ప్రసాద్ పథకం కింద 2 ప్రాజెక్టులను మంజూరు చేసినందుకు ముతంసెట్టి శ్రీనివాస రావు కృతజ్ఞతలు. ఈ ప్రాజెక్టులలో, స్వదేశ్ దర్శన్ పథకం కింద ఇటీవల మంజూరు చేయబడిన బడ్డిస్ట్ సర్క్యూట్ ప్రాజెక్ట్ మినహా, ఇతర 4 ప్రాజెక్టులు ప్రత్యామ్నాయంగా పూర్తయ్యాయి మరియు పూర్తి రిసార్ట్ ఖరారు చేయబడ్డాయి. అవంతి శ్రీనివాస్ భారతదేశం యొక్క గౌరవనీయ ఉపాధ్యక్షుడు 24.09.2018 న తిరుపతి వద్ద కాకినాడ మరియు నెల్లూరు తీరపాంత సర్క్యూట్ల యొక్క రెండు స్వదేశ్ దర్శన ప్రాజెక్టులను ప్రారంభించారు, ఈ రెండు ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కేంద్ర ప్రభుత్వం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసుకున్న చొరవను ప్రశంసించారు. మరియు ఆంధ్రప్రదేశ్‌లో టూరిజం రంగం పర్యాటక అభివృద్ధికి తోడ్పడుతుంది అని తెలిపారు.

## సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,01,116/-విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా మధురవాడ గ్రామానికి చెందిన భగవతి.జగన్నాధరావు రూ.1,01,116/- విరాళమును దేవస్థానం అన్నదానం విభాగం సూపరింటెండెంట్ ఉమాపతి కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఆగష్టు 30వ తేదీన జగన్నాధరావు పేరు మీద అన్నదానం జరిపించవలెనని కోరారు.

## 52వ వార్డులో ముగిసిన వలంటరీ శిక్షణాతరగతులు

గాజువాక: జీవీయంసీ 52వ వార్డుకు సంబంధించి ఎంపికైన వాలంటీర్లకు సీతానగరం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన శిక్షణాతరగతులు బుధవారంతో ముగిసాయి. రెండోవిడతగా ఎంపికైన 300మందికి రెండురోజులపాటు శిక్షణకు గాను సీతానగరంలో ఏర్పాటు చేసిన తరగతులను వైసీపీ నాయకులు చిక్కాసత్యన్నారాయణ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ వార్డు వాలంటీర్ల శిక్షణపూర్తి అయిన తరువాత వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకు వెళ్ళాలని పిలపు నిచ్చారు. బడుగు,బలహీన వర్గాల వారి సంక్షేమ కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రధానంగా రేషన్ సరుకులు పింఛన్లు పంపిణీ, ఇతర సంక్షేమపథకాలను ఇంటింటా అందే విధంగా కృషి చేయాలన్నారు. ఆర్వో వై.శివకుమార్, జూనియర్ అసిస్టెంట్స్ ఎం.వి.రమణమూర్తి, కె.ఆర్.కె.శర్మ వార్డు అధ్యక్షులు రంబనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాల చెల్లింపు గడువు పెంచండి

### ఆర్‌బీఐకి రాహుల్ గాంధీ లేఖ

ఢిల్లీ: గతేడాది కేరళను వరదలు ముంచెత్తడంతో రైతులు బ్యాంకులకు చెల్లించే పంట రుణాల గడువు తేదీని ఈ ఏడాది చివరి వరకూ పొడిగించాలని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆర్‌బీఐని కోరారు. ఈ మేరకు బుధవారం రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్‌కు రాహుల్ లేఖ రాశారు. శతాబ్ద కాలంలో ఎప్పుడూ చూడని వరదలతో కేరళ ప్రజలు బాగా నష్టపోయారని, పంటలన్నీ దారుణంగా దెబ్బతిన్నాయని వివరించారు.






## నాలుగైదు వార్డుల్లో పర్యటించిన జీవీఎంసీ కమిషనర్



మధురవాడ, పూడి కను తొలగించి కాలువలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయాలని జీవీఎంసీ కమిషనర్ సృజన అధికారులను ఆదేశించారు, మహా విశాఖ నాలుగో వార్డు పరిధి పీఎం పాలెం మెయిన్ రోడ్ లో డ్రైన్లను బుధవారం పరిశీలించారు కొన్ని ప్రదేశాలలో పాడైన డ్రైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయాలని ఆదేశించారు, అనంతరం నియమ నిబంధనలు ఉల్లంఘించి నిర్మిస్తున్న అపార్ట్మెంట్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, అలాగే ప్రతి నిర్మాణానికి రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ తప్పక నిర్మించేలా చూడాలని తెలిపారు. దుర్గా నగర్ లో ఉన్నటువంటి చాలామాజీ హైట్స్ అపార్ట్మెంట్ను పరిశీలించి అక్కడ ఉన్న స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు పర్యటనలో జోనల్ కమిషనర్ బి రాము, ఈఈ దిలీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి హరిదాసు, సిబ్బంది పాల్గొన్నారు

## పంద్రాగస్టు సంరంభం:

### విజయవాడలో వైఎస్ జగన్: జిల్లాల్లో జెండాలను ఎగురవేసేది వీరే..

విజయవాడ: రాష్ట్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంరంభం ఆరంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా, వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. విజయవాడతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడానికి సన్నాహాలు ఆరంభించింది జిల్లా పాలనా యంత్రాంగం. విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించబోతోంది ప్రభుత్వం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఎగుర వేయనున్నారు. అదే సమయంలో ఉప ముఖ్యమంత్రులు, జిల్లాల్లో మంత్రులు.. జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. దీనికి సంబంధించిన జాబితా ఖరారైంది. దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ (శ్రీకాకుళం), ఉప ముఖ్యమంత్రి పుష్పా శ్రీవాణి (విజయనగరం), పశు సంవర్ధక శాఖ మంత్రి మోపిదేవి వెంకట రమణ (విశాఖపట్నం), ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని (తూర్పుగోదావరి), ఉప ముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ (పశ్చిమగోదావరి) రవాణాశాఖ మంత్రి పేర్ని నాని (గుంటూరు), జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ (ప్రకాశం), హోం శాఖ మంత్రి సుచరిత (నెల్లూరు), మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ (కర్నూలు), ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా (కడప), గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (అనంతపురం), ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి (చిత్తూరు) ఆయా జిల్లాల్లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు.

## అంగన్వాడీ కేంద్రంలో రాఖీ సంబరాలు



సింథియా: పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 47వ వార్డు హిమాచల్‌నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో రాఖీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఈ రాఖీ పండుగ సందర్బంగా బాలికలు బాలురులకు రాఖీలు కట్టీ, మిఠాయిలు పంచుకొని వేడుకచేసుకున్నారు. ఈ సంధర్బంగా ఈశ్వరమ్మ మాట్లాడుతూ అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని తెలిపారు. ఒకరునొకరు ప్రేమగా మెలగాలని మన సంస్కృతి, సాంప్రదాయాలు పట్ల గౌరవంతో మెలగాలని, వాటి ఔన్నత్యాన్ని బావితరాలకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణానదికి వరదలు రావనే ధైర్యం..

## రివర్ వ్యూ పేరుతో నదీ గర్భంలో కొత్త భవన నిర్మాణం: ఎమ్మెల్యే ఆర్కే...

గుంటూరు: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి బుధవారం ఉదయం పరిశీలించారు. కృష్ణా నదికి సంభవించిన వరద ప్రవాహం చంద్రబాబు ఇంటిని చుట్టుముట్టిన నేపథ్యంలో- ఆయన ఇంటి సంరక్షణ చర్యలను పర్యవేక్షించారు. వరదనీరు భవనంలోనికి రాకుండా ఉండటానికి వందలాది ఇసుక బస్తాలు, స్టోన్ క్రష్ మూటెలను అడ్డుగా పెట్టారు అక్కడి సిబ్బంది. ఆయా పనులన్నింటినీ ఆళ్ల.. తిలకించారు. సాధ్యమైనంత వరకు వరద నీరు భవనం లోనికి రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అక్కడి సిబ్బందిని సూచించారు. ఈ సందర్భంగా ఆళ్ల రామకృష్ణా రెడ్డి కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు.

**నదీ గర్భంలో కట్టుకుంటే..ఎలా?**

**నదీ గర్భంలో ఇంటిని కట్టుకుంటే..ఎలా?**

కృష్ణా నదీ పరీవాహక ప్రాంతాన్ని అధిగమించి.. నదీ గర్భంలో ఇంటిని నిర్మించుకున్నారని విమర్శించారు. ఇంతకుముందు- లింగమనేని అతిథిగృహానికి అదనంగా రివర్ వ్యూ పేరుతో మరో భవనాన్ని నిర్మించారనే విషయం తాజాగా వెలుగు చూసిందని ఆళ్ల తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు.. లింగమనేని అతిథిగృహంలో చేరిన తరువాత ఆ భవనాన్ని నిర్మించారనే విషయం ఇప్పుడే తెలిసిందని అన్నారు. రివర్ వ్యూ పేరుతో భవనం కట్టిన విషయం తమకు తెలియదని చెప్పారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కరకట్ట రోడ్డుకు కూడా రానివ్వలేదని అన్నారు. ఏం జరుగుతున్నదో తెలిసే అవకాశమే లేకుండా పోయిందని అన్నారు. తీరా ఇప్పుడు చూస్తే.. కరకట్ట నివాసానికి వెనుక వైపు అదనంగా మరో భవనాన్ని నిర్మించుకున్నారని అన్నారు. ఆ భవనం నీట్లో మునిగిందని చెప్పారు.

**వరద రాదనే ..**

**వరద రాదనే భయంతోనే..**

కృష్ణా నదికి వరదలు రావనే ధైర్యంతోనే చంద్రబాబు ఈ సాహసం చేశారని ఆరోపించారు. తాను ముఖ్యమంత్రిగా ఉండగా.. వరదలు రావనే నమ్మకమే ఆయనను ఈ భవన నిర్మాణానికి పురిగొల్పి ఉంటుందని ఆళ్ల రామకృష్ణా రెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు నివాసం ప్రైవేటు భవనం కాదని, అది ప్రభుత్వ ఆస్తి అని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత చెప్పారు. చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబీకులు క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతోనే తాము కరకట్ట నివాసాన్ని ఖాళీ చేయాలని సూచించినట్లు చెప్పారు. రాజకీయ కారణాలు, రాజకీయ కక్షలు తమకు లేవని ఆయన స్పష్టం చేశారు. 2009లో కూడా కృష్ణానదికి ఇదే తరహాలో భారీ వరద ప్రవాహం చోటు చేసుకుందని, అప్పట్లో ఉండవల్లి గ్రామంలో అడుగులోతు వరద నీరు ప్రవహించిందని గుర్తు చేశారు.

అలాంటి పరిస్థితి తలెత్తుతుందని తెలిసి కూడా చంద్రబాబు అక్రమ కట్టడంలో నివాసం ఉన్నారని చెప్పారు. ఆయన మనస్సాక్షికి ఇదంతా తెలుసని చెప్పుకొచ్చారు.

**నీట రివర్ వ్యూ..**

**నీట మునిగిన రివర్ వ్యూ..**

ఇదిలావుండగా.. కరకట్ట నివాసం వెనుక అదనంగా నిర్మించిన భవనం ఆవరణలోకి వరదనీరు ప్రవేశించింది. తన వ్యాయామంలో భాగంగా చంద్రబాబు చేసే వాకింగ్ ట్రాక్ రివర్ వ్యూ ఆవరణలోనే ఉంది. ప్రస్తుతం ఆ వాకింగ్ ట్రాక్ మొత్తం నీట్లో మునిగిపోయింది. వరద నీరు మరింత చొచ్చుకుని రాకుండా ఉండటానికి అక్కడి సిబ్బంది పెద్ద ఎత్తున రక్షణ చర్యలు చేపట్టారు.

ఇసుక బస్తాలు, స్టోన్ క్రష్ మూటెలను అడ్డుగా ఉంచారు. అయినప్పటికీ- వరద ప్రవాహానికి అడ్డుకట్ట పడలేదు. నీరు చొచ్చుకుని వచ్చి.. రివర్ వ్యూ భవనం ఆవరణలోకి ప్రవేశించింది. ఈ పరిస్థితిని ముందుగానే గ్రహించిన చంద్రబాబు నాయుడు.. విశ్రాంతి పేరుతో హైదరాబాద్ కు వెళ్లిపోయారని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు.

## ఘనంగా సాగిన సత్యదేవుని గిరిప్రదక్షిణ

- సత్యగిరి,రత్నగిరి చుట్టూ సాగిన గిరి ప్రదక్షిణ.
- అధిక సంఖ్యలో పాల్గొన గ్రామస్థులు, భక్తులు.



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో ప్రతీనెల పౌర్ణమి రోజున రత్నాద్రివాసుడైన శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామి కొలువైఉన్న రత్నగిరి,సత్యగిరి చుట్టూ భక్తులు చేస్తున్న గిరిప్రదక్షిణ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.దాదాపు ఎనిమిది కిలోమీటర్ల సాగే ఈ గిరిప్రదక్షిణలో భక్తులు అధిక సంఖ్యలో ప్రతీ మాసము అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం శ్రావణ పౌర్ణమి ఘడియలు ప్రవేశించే సమయంలో వ్రత పురోహిత బృందం,గ్రామస్థులు , సుమారు 120 మంది స్వామి వారి తొలిపావంచాల వద్ద స్వామికి నమస్కారములు చేసి కొబ్బరికాయలు కొట్టి గోవింద నామస్మరణల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.రత్నగిరి, సత్యగిరిల చుట్టూ మంత్రోచ్చారణలతో సత్యదేవుని నామస్మరణలతో పూర్తి ఆధ్యాత్మిక వాతావరణం లో ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందికొండ శేషగిరి , కందికొండ ప్రసాద్,ఆకొండి. రామమూర్తి , ఆకొండి.విజయ్,ప్రసాద్, కేతవరపు.వాసు, పి. రాధాకృష్ణ,భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమూర్తి అరుణ శ్రీకి నాగార్జున డాక్టరేట్

### రాజీవ్‌లా కళాశాల అభినందనలు



కాకినాడ: రాజీవ్ గాంధీ న్యాయ కళాశాల పూర్వ(2001-2004 బ్యాచ్) విద్యార్థి, గుంటూరు ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ ఆఫ్ జువైనల్ జస్టిస్,నాల్గవ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి అయిన సత్తి అరుణశ్రీకి నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టరేట్ దక్కింది.

విక్టిమ్స్ రైట్స్ ఇన్ ఇండియా- ఏ లీగల్ స్టడీ అన్న అంశంపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో న్యాయ విభాగంలో ఆమె చేసిన రీసెర్చ్‌కు ఈ డాక్టరేట్ దక్కింది. పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టడీస్ పరిశోధన విభాగం పర్యవేక్షకులు డాక్టర్ గౌరీ పర్యవేక్షణలో విజయ వంతంగా పూర్తి చేసి నందుకు ఈ అవార్డు దక్కిందని రీసెర్చ్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి ఈ మేరకు ప్రకటించారు.

తమ కళాశాల పూర్వ విద్యార్థి అరుణ శ్రీకి డాక్టరేట్ లభించడం పట్ల రాజీవ్ గాంధీ విద్యాసంస్థల చైర్మన్ పోతుల విశ్వం,లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాదిలి వెంకట త్రినాద్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసరావు,కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొటికలపూడి సత్య శ్రీనివాసరావు, బార్ కౌన్సిల్ సభ్యుడు నరహరిశెట్టి రవికృష్ణ తదితరులు అభినందించారు.

## నాటుసారా పట్టివేత నిందితుల అరెస్టు



కాకినాడ: కాకినాడ, మరియు తీరప్రాంతాలలో అక్రమంగా నిషేధిత సారాయి విక్రయాలు చేస్తున్న వ్యక్తిని, రవాణాకు సహకరిస్తున్న మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1లక్షా ఇరవై వేల విలువ గల1200లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకోవడం జరిగిందని కాకినాడ నార్త్ సి ఐ.జి.వెంకటలక్ష్మి వెల్లడించారు.స్థానిక నాగమల్లి జంక్షన్, పైడా వారి వీధిలో గల సిఐ కార్యాల యంలో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ కాకినాడ రూరల్ నేమాం గ్రామానికి చెందిన మేడిశెట్టి రమణ అలియాస్ బుజ్జి గత కొంత కాలంగా యానాం గిరియంపేటకు చెందిన సారా తయారీ దారు పినిపే రాముడు నుండి అధికమొత్తంలో సారా కొనుగోలు చేసి బోట్ పై సముద్ర మార్గం ద్వారా, ఆటో,ద్విచక్ర వాహనాలపై వాకలపూడికి తెచ్చి అమ్మకాలు చేస్తున్నాడని తెలిపారు. నిందితుడు బుజ్జితో బాటు పంపన వెంకట రమణ, ఆటో డ్రైవర్ రామకృష్ణ, బోట్ డ్రైవర్ కూరాడ నూకబ్బాయ్‌లను అరెస్ట్ చేశామన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. బుజ్జిపై పాత కేసులు ఉన్నట్లు తెలిపారు. సారాయితో బాటు ఒక బోట్, ఆటో, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కె. మౌనిక, జి వి నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ ప్రజలకు 73వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు

### ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ విద్యాభూషణ్



విశాఖపట్నం: నా ప్రియమైన తూర్పు కోస్తా రైల్వే కుటుంబ సభ్యులారా! 73వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మీ ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. ఈ రోజు కేవలం ఒక వేడుక జరుపుకోవటం మాత్రమే కాదు. తీవ్రమైన కృషి, విశ్వసనీయత, మానవతావాదం ద్వారా భారతదేశపు రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక స్వాతంత్ర్యం నిలబెట్టుటకు, అభివృద్ధి మరియు దేశ పౌరుల సంతోషంలో భారతదేశంను నెంబరు-1గా చూడాలనే ఆశయం కొరకు పునరంకితమయ్యే రోజుకూడా. ఈ సిద్ధాంతంతోనే ఈస్ట్ కోస్ట్ రైల్వే 2018-19లో తన అన్ని ప్రయత్నాలలో అద్భుతమైన ఫలితాలను అందించినది. 191.74మె.ట సరకు రవాణాతో అన్ని జోన్లో మనం మొదటి స్థానాన్ని కొనసాగించాము. సంవత్సరం-సంవత్సరం సమయపాలన మెరుగుదలతో అన్ని జోనుల కంటే మనం రెండవ స్థానంలో నిలిచాము. అన్ని జోనులలో మనం ఉత్తమ ఆపరేటింగ్ నిష్పత్తి 53% కలిగి ఉన్నాము. ఫణి తుఫాను 3 మే 2019న ఒడిశాలో ఈస్ట్ కోస్ట్ రైల్వేను దెబ్బతీసినది. ఉత్తమ ప్రేరణతో, కేవలం 9 రోజులలో 12 మే నాటికి అన్ని రైలు సర్వీసులను పునరుద్దరించగలిగాము. తుఫాను కారణంగా పై కప్పులు ఎగిరిపోయి, విద్యుత్ లేక మరియు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ స్టేషన్లు మరియు భువనేశ్వర్, పూరీ, కటక్ వద్ద నున్న కీలక సంస్థలు సహకారంతో ఈ అద్భుతమైన ఉద్యమం సాధించగలిగాము. మన సిబ్బంది మరియు అధికారులు మే 3వ తేదీనే తుఫాను ప్రదేశాలకు వెళ్ళారు అని సగర్వంగా మీకు తెలియ చేస్తున్నాను. ఈ అంకిత పూరితమైన ప్రజా మరియు జాతీయ సేవకు,గ్రామీ మరియు రైల్వే బోర్డు నందు శిఖర స్థాయిలో ప్రశంసలు పొందాము. పెయింటింగ్, జానపదనృత్యం, డాక్యుమెంటరీ చిత్రం, కాపలలేని లెవెల్ క్రాసింగ్లు మూసివేయుట, ఆరోగ్య పరిరక్షణ మరియు ఫైనాన్షియల్ మేనేజుమెంట్ అకౌంట్ కీపింగ్ లకు జాతీయ రైల్వే అవార్డులు కూడా మనం గెలుపొందాము. ఈస్ట్ కోస్ట్ రైల్వే కొరకు సాధించిన ఈ పురస్కారాలు వారికి సాటిలేని ప్రశంసలు లభించాయి. ఈ ప్రశంసలతో ఈస్ట్ కోస్ట్ రైల్వే విశ్రాంతి తీసుకోదు. 2019-20 మొదటి త్రైమాసికంలోని సామర్ధ్యత మన ఆశయాలు మరియు అంచనాలకు అనుగుణంగా ఉంటుంది. భారతీయ రైల్వే నందు ఒక 200 మెట. లోడింగ్ క్లబ్ ప్రారంభించుటకు మనం పరిష్కార మార్గం చూపించాం. 80% పైగా సకాలం డెలివరీకి కూడా మనం పరిష్కరం చేసాము. ఆపరేటింగ్ నిష్పత్తి 50% సాధన మనం పరిష్కరించాము. ఈ లక్ష్యలను అధిగమించుటకు నా బృందం పైన నాకు విశ్వాసం ఉన్నది.

# అభినందన్‌కు 'వీర్ చక్ర' పురస్కారం



న్యూఢిల్లీ: దేశ 73వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ వేళ భారత వైమానిక దళ వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్‌కు భారత ప్రభుత్వం 'వీరచక్ర' పురస్కారం ప్రదానం చేయనుంది. గురువారంనాడు 'వీర చక్ర' పురస్కారాన్ని అభినందన్ అందుకోనున్నారు. గత ఫిబ్రవరి 27న పాక్ విమానాన్ని కూల్చి, పొరపాటున ఆ దేశంలో కాలుపెట్టినా దేశ రహస్యాలపై నోరు విప్పకుండా మొక్కవోని ధైర్యంతో నిలిచి, తిరిగి స్వదేశానికి వచ్చిన నేషనల్ హీరోగా అభినందన్ నిలిచారు. పాక్ చెరలో చిక్కినప్పుడు ఆయన ప్రదర్శించిన ధైర్య పరాక్రమాలకు గాను 'వీర్ చక్ర' పురస్కారం ఆయనను వరించింది.

సైన్యానికి పరమ్ వీర చక్ర, మహా వీర చక్ర తర్వాత ఇది మూడో అత్యున్నత పురస్కారం.

**నిన్నటి సాహస గాథ..**

గత ఫిబ్రవరి 26న పాకిస్థాన్ ఎయిర్ ఫోర్సుకు చెందిన ఎఫ్-16ను తాను ప్రయాణిస్తున్న మిగ్ విమానంతో అభినందన్ కూల్చివేశారు. ఆ తర్వాత తన మిగ్ కూడా కూలిపోవడంతో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో దిగాడు. స్థానికులు ఆయన్ను పట్టుకుని పాక్ సైన్యానికి అప్పగించారు. వారు ఎంత ఒత్తిడి చేసినా మిలిటరీకి సంబంధించిన ఎలాంటి సున్నిత సమాచారాన్ని ఆయన బయటపెట్టలేదు. తర్వాత భారత్ సహా ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయడంతో పాకిస్థాన్ ప్రభుత్వం వర్ధమాన్‌ను వాఘా సరిహద్దు వద్ద అప్పగించింది. అభినందన్ చూపించిన సాహసం ఒక్కసారిగా ఆయనను రియల్ హీరోను చేసింది. సాహసానికి ప్రతీకగా, భారత్‌కు ఓ బ్రాండ్‌గా ఆయన పేరు మారుమోగింది. అభినందన్‌కు భారత అత్యున్నత అవార్డైన వీర చక్ర ఇవ్వాలని కోరుతూ భారత వాయుసేన నామినేట్ చేసింది. కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కాగా, అభినందన్ సొంత రాష్ట్రం తమిళనాడు.















VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com